గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు

ప్రచురణ
ఐనోను ప్రార్థనా మందిరము

వార్షిక విరాళం : రూ. 200/-
విడి ప్రతి : రూ.35/-

# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక

జనవరి-ఫిబ్రవరి 2022

## సంవత్సరమును నీ దయాకిరీటము ధరింపజేసియున్నావు...

కీర్తనలు 65:11





# సంపాదకీయం

## జత

పాత క్రొత్త రెండు, చీకటి వెలుగు లేక దు:ఖము, సంతోషము వంటివి. జతగా కలిసి ఉండేవి కావు. ఈ లోక రీతిగా చూస్తే, ఒక్కసారి వెలుగు ఉన్నచోట చీకటి రావచ్చును. సంతోషము పోయి దు:ఖము రావచ్చును. శారీరకముగా ఏదీ శాశ్వతము కాదు. కానీ ఆత్మలో అలా కాదు ఎందుకంటే ఆత్మీయముగా వెలుగు దేవుడు సంతోషము రక్షణ వలన కలిగేది. ఆత్మ అక్షయమైనది. అలానే దేవుడు నిరంతరము జీవించువాడు కనుక సంతోషము కూడా నిత్యమే. కాబట్టి నూతనత్వము, ఆత్మీయముగా నిరంతరమే. ఎందుకంటే అది దేవుని నుండి కలిగేది కాబట్టి. సంవత్సరము గడిచిన కొలది ఎలా అయితే గతించిన దినములు పాతవిగా ఎంచుకుంటామో అలానే మన జీవితములోని పాపమును, పాతదిగా ఎంచి తన వీపు వెనుక వేసుకుంటున్న దేవుని మాటలు గమనించండి. ఎవరు కూడ వెనక ఉన్నవాటిని చూడలేరు, చూడవద్దు అనుకుంటేనే వెనక పెట్టేస్తాము. దేవుడు మన ప్రతి పాపమును అపరాధమును పాతదిగా చేసి వీపు వెనుక వేసికొన్నారు. మనలను నూతన పరిచారు. రక్షణను అనుగ్రహించారు. నూతన సంవత్సరములో ఆత్మీయ నూతనత్వముతో దేవునికి మహిమకరమైన జీవితమును జీవిద్ధాము.

నూతన సంవత్సరశుభాకాంక్షలు

గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు
ఏనోను ప్రార్థనా మందిరము

సంపుటి -7 సంచిక-1

జనవరి-ఫిబ్రవరి 2022

గౌరవ సంపాదకులు

రెవ. డా॥ వేజండ్ల నాగేశ్వరరావు

సంపాదకులు

సహో. నత్తల శశిభూషణరావు

ప్రచురణ

ఐనోను చర్చి, హైదరాబాద్

వార్షిక చందా - రూ. 200/-

**Printed and Published by**
Bro V.Vijaya Sudhaker
on behalf of Aenon Church,
Hyderabad , Plot no.469 ,
Dr YSR Enclave Colony,
Neknampur, Puppalguda,
Rajendra Nagar (Md), R.R. Dist.
Hyderabad - 500 089. T.S.

You can send your subscriptions
donations to this account
Truevine Ministries
Indianoverseas Bank,
Srinagar Colony,
AC. No. 189001000001433
IFSC Code : IOBA0001890

"సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" మార్కు 16 : 15



# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక




| | |
|---|---|
| విశ్వాసము<br>-రెవ.పి. డానియేల్ | 2 |
| అబ్రహాము దేవుని నమ్మెను<br>- డా॥ వి. రాజు | 6 |
| దేవుని మాట<br>-పాస్టర్ పి. ఐజక్ | 11 |
| మండు... మండించు<br>-పాస్టర్. ప్రభాకర్ | 15 |
| నిత్య జీవము<br>-సహో. సువర్ణ రాజు | 19 |
| ఆధికారం<br>-సహో. వి. వి.చందర్ | 26 |
| ఆరోగ్య శీర్షిక<br>-సహో. వి. వి.చందర్ | 28 |



**Disclaimer**

Siluva Needa may not agree in part or in full , with the views expressed by the writers.

సిలువ నీడ పత్రిక Online లో చదువుటకు ఇప్పుడు మన website: www.aenonchurch.org లో login అవ్వండి

All the readers, you can write to us of how you are spiritually benefitted by the messages published. We would like to mention that in the next edition. You can also send your prayer requests, witnesses to the church address. We thank our loving LORD and all the writers and supporting staff in helping us.

-రెవ.పి. డానియేల్



# విశ్వాసము

ప్రియులారా పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ లో పాత నిబంధనలో గాని, క్రొత్త నిబంధనలో గాని విశ్వాసమునకు ఉన్న విలువ ఎంతో గొప్పది విశ్వాసమనగా నమ్మకమేగదా. ఎవరు ఎవరిని నమ్మాలి. నమ్ముట వలన కల్గినటువంటి మేలు ఏమిటో ఈ దినము ప్రార్థన పూర్వకముగా చూద్దాము. మొదటిగా విశ్వాసము లేక నమ్మకమును గూర్చి 2 కొరింథీ 13:5లో ఒక మాట చూద్ధాము. మీరు విశ్వాసముగల వారై యఋన్నారో లేదో మిమ్మును మీరే పరీక్షించుకొనుడి అని ఈ వాక్యం ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మాట్లాడుచున్నారు. మీరు అని ఎవరిని దేవుడు హెచ్చరిస్తున్నారు. కొరింథీ సంఘ విశ్వాసులేనా, కాదు వాక్యం చదువుతున్న అందరికి ఈ హెచ్చరిక అవసరమైయున్నది. ఎందుకని హెబ్రీ పత్రిక 11:33లో వారు విశ్వాసము ద్వార రాజ్యములను జయించిరి. నీతి కార్యములను జరిగించిరి వాగ్దానములను పొందిరి. సింహము నోళ్లను మూసిరి ఇంకా ఆ క్రింది వచనాల్లో చాలా గొప్ప కార్యము జరిగినట్టు చదువుచున్నాము. తరువాత అవన్నీ జాగ్రత్తగా చదవండి. ఇప్పుడు మనకేమి అర్థమయింది. సర్వసృష్టికర్తయైన యెహోవా దేవున్ని బలమైన విశ్వాస ప్రార్థనశక్తితో వెంబడించడం ద్వార మాత్రమే ఈ అద్భుత కార్యములన్ని జరిగాయి అని ఖచ్చితంగా నమ్ముచున్నాము. ఇదే నూతన విశ్వాసమంటే పాప జీవితంలో ఉంటూ బైబిల్ చదవడము ప్రార్థించడము కీర్తనలు పాడడము మందిరానికి వెళ్ళడము వలన ఏవిదమైన ఆశీర్వాదం ఉండదు అని వాక్యం సెలవిస్తుంది. దేవుడు పాపులమనవి (ప్రార్థన) ఆలకింపడని యెరుగుదము అని యోహాను 9:31లో చదువుచున్నాము గనుక మన నమ్మకం దేవుని వాగ్ధానముల పట్ల ఎలా ఉండాలి. పరిశుద్ధంగా ఉండాలి అని తెలుస్తుంది. హెబ్రీ 11:4 నుండి 32వరకు 16 మంది పరిశుద్ధుల విశ్వాస వీరుల పేర్లు వ్రాయబడినవి ఆది దంపతుల రెండవ కుమారుడైన హేబేలు మొదలు సమూయేలు ప్రవక్తవరకు వీరందరు ఎవరు 33వ వచనం ప్రకారము ప్రతి పాపిష్టి శోధనలను జయించి నిజదేవుడైన యెహోవా దేవుని శక్తి సంపాదించుకున్నవారు సృష్టిలోనే రెండవ కుమారుడైన హేబేలును గూర్చి సృష్టికర్తయైన యెహోవా దేవుడు ఇచ్చిన సాక్ష్యం ఎలాంటిది. వాక్యంలో చూద్దాం. ఆది.కా. 4:4లో యెహోవా హేబేలును అతని అర్పణను లక్ష్యపెట్టెను అని మరియు 10వ వచనములోని తమ్ముని రక్తం యొక్క స్వరము నేలనుండి నాకు మొర

పెట్టుచున్నదని సాక్ష్యం దేవుని నుండి ఎలా సంపాదించాడు. తన నమ్మకత్వం ద్వారా కాదా అలాగ సమూయేలు ప్రవక్త కూడ 1 సమూయేలు 7:9లో సమూయేలు ఇశ్రాయేలీయుల పక్షంగా ప్రార్థన చేయగా 10వ వచనములో శత్రువులైన ఫిలిష్తీయుల మీద మెండుగా ఉరుములు ఉ రిమించి వారిని తారుమారు చేయగా వారు ఇశ్రాయేలీయుల చేత ఓడిపోయిరి. అని గొప్ప ప్రవక్త విశ్వాస ప్రార్థన ద్వారా ఆశ్చర్య కార్యములు జరిగినట్లు చూస్తున్నాం. ఇది ఆత్మఫలములో ఉ న్న ఏడవ ఫలమైన విశ్వాసపు నూతన శక్తి ఇంకా సమూయేలు గారు విశ్వామును బట్టి దేవుని నుండి గొప్ప కార్యము జరిగించారు. 1 సమూ. 9:6లో బహు ఘనుడైన దైవజనుడని అతడు ఏమాట పలికితే అది ఖచ్చితంగా నెరవేరుతుంది అని సాక్ష్యంగలవాడు. మీ గాడిదలు మీ ఇంటికి వెళ్లినవని యవ్వనుడైన సౌలుతో చెప్పిన విశ్వాసప్రవక్తే 10:2లో నా యొద్దనుండి నీవు వెళ్లిన తరువాత మార్గములో ముగ్గురు మనుష్యులు నీకు ఎదురౌతారు. వారు నీకు రెండు రొట్టెలు ఇస్తారు వద్దు అనకు తీసికో అని ఇంకా ఎన్నెన్నో అద్భుతకరమైన విశ్వాసపు మాటలు సౌలుతో చెప్పిన ప్రతిమాట ఖచ్చితంగా నెరవేర్చబడినాయి. ఎలాగు? ఇతని యొక్క నూతన పరిశుద్ధ విశ్వాసము ద్వారా మాత్రమే అని మనము గ్రహిస్తున్నాము. ఈ యొక్క హేబేలు తరువాత సమూయేలు ప్రవక్తతోపాటు హెబ్రీ అధ్యాయములో చెప్పబడిన ప్రతి ఒక్కరు కూడా దేవుని ఇష్టమైన విశ్వసమనే శ్రేష్టఫలముతో అవరోధములన్నిటిని జయించగలిగినారు. వారే కాదు యౌవనస్థుడైన యోసేపు ఐగుప్తు దేశంలో తన విశ్వాసాన్ని బహు జాగ్రత్తగా కాపాడుకున్నాడు కాబట్టే స్త్రీ యొక్క పాపపు శోధన నుండి పారిపోయాడు. అప్పటినుండి ఏ దేవుడు తనను దీవించడం మొదలుపెట్టినట్టు వాక్యంలో చూడగలము ఈలాంటి విశ్వాస మాదిరికరమైన దేవుని బిడ్డలను బట్టి ఆయనకెంతో మహిమ కలుగుతుంది. మన నమ్మకత్వం ఎలా ఉంది. మన విశ్వాసం ద్వారా ప్రార్థనలకు జవాబు వస్తుందా. మన పట్ల ఆయున చేసిన వాగ్ధానములు నెరవేర్చబడకుండా ఉండడానికి కారణాలేమిటో ఇప్పుడైన ఈ వాక్యం ద్వార తెలుసుకుందామా. మా పూర్వికుల నుండి మేము క్రైస్తవ విశ్వాసులమే అని చెప్పుకుంటున్నాము గాని ప్రవర్తనలో ఎలాంటి ప్రత్యేకత లేదు కదా. యేసయ్య పాటలే పాడుతూ సినిమాలు కూడా పాడేవారుగా ఉన్నారు కదూ, వడ్డీవ్యాపారముల ద్వారా, లంచములు తీసికోవడం ద్వారా, త్రాగుబోతుల స్నేహముల ద్వారా, విశ్వాసము యొక్క విలువ తెలియక తికమకపడే మతసంబంధ, నామకార్థ క్రైస్తవులుగా జీవించేవారికి వాగ్ధానముల విలువ అసలు అర్థం కాదు. అందుకే యేసయ్య యోహాను 7:5లో ఆయన సహోదరులైనను ఆయన యందు

విశ్వాసముంచలేదు అని కన్య మరియమ్మ గారికి శారీరకంగా పుట్టిన కుమారులను గూర్చి చెడ్డ సాక్ష్యం చెప్పబడింది. మరియమ్మ ఎవరు? యవ్వన వయస్సులో కృప పొందిన ఆత్మపూర్ణురాలు. గొప్ప విశ్వాసి అయినప్పటికి తన కుమారులు అప్పటికి యేసయ్య పట్ల నమ్మకములేని అవిశ్వాసులుగా బ్రతుకుతున్నారు. గనుక అద్భుతాలు అనుభవించలేకపోయారు. అవిశ్వాసము వలన సంఘములో ఉజ్జీవము నూతన ఆత్మల సంపాదన సహోదరీ సహోదరుల మధ్య ఐక్యత ప్రేమలు నశించిపోతాము. అందుకే మత్తయి 13:58లో వారి అవిశ్వాసమును బట్టి ఆయన అక్కడ అనేకమైన అద్భుతములు చేయలేదు అని మరల మార్కు 2:6లో ఆయన వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడెను అని చాలా బాధాకరమైన మాట చదువుచున్నాము. మన జీవితాల్లో వ్యక్తిగతంగా సంఘపరంగా, కుటుంబంగా గత దినాల్లో లేక గడచిన సంవత్సరాల్లో ఎనెన్నో ఆపదల నుండి తెగుళ్ళ నుండి భయకంరమైన ప్రమాదాల నుండి ప్రభువు మనలను ఆశ్చర్యరీతిలో తప్పించి రక్షించలేదా మరిచిపోకండి ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకండి అని వాక్యం ద్వార పరిశుద్ధాత్మ దేవుడు హెచ్చరిస్తున్నారు కదా. అయినప్పటికి అవిశ్వాసము వలన అనర్ధాలు తెచ్చుకుంటున్నామే తప్ప బలపడటం లేదని ఇప్పుడే పశ్చాతాపంతో బాప్తిస్మము పొందిన మనము ప్రభువు బల్లలో పాల్గొనుచున్న మనము క్రిస్మస్ పండుగను బహు ఆడంబరంగా హంగు ఆర్భాటంతో జరిపిస్తున మనము మన అవిశ్వాసపు ఆచారాల ద్వార ఆయనకు అవమానమే తప్ప మహిమ లేదని గ్రహించి ఇప్పుడే మోకరించి పశ్చాత్తాపంతో బలమైన దేవుని సాక్షులముగా బ్రతుకు కాలమంతయు తీర్మానము చేసుకుందాము. యేసయ్య కొందరి విశ్వాసమును చూచి తనకెంతో సంతోషము కలిగినది. (మత్తయి 8:10) యేసు ఈ మాట విని ఆశ్చర్యపడి వెంట వచ్చుచున్న వారిని చూచి ఇశ్రాయేలులో నెవరికైనను నేనింత విశ్వాసమున్నట్టు చూడలేదని నిశ్చయంగా మీతో చెప్పుచున్నాను. అని అన్యుడైన శతాధిపతితో (13వ వచనంలో) ఏమన్నారో చదవండి. ఇక వెళ్ళుము నీవు నమ్మిన ప్రకారం నీకు అవును గాకని చెప్పి తన దాసుని యొక్క స్వస్థతకు కారణమైనాడు. హల్లేలూయా దేవునికి స్తోత్రం కలుగును గాక. వ్రాస్తున్న నాకు ఈ మాటలు ఎంత గొప్ప ఆనందాన్ని ఆదరణను ఇస్తున్నాయో చెప్పలేను. కరోనా వైరస్‌కి ముందు రోజున సాయం కాలం 7 గంటలకు ఉపవాస ప్రార్థనకు స్కూటిపై వెళ్లుతున్న నేను యాక్సిడెంటు ద్వారా రెండు పాదములు రక్తసిక్తమైనాయి. ఆ సమయంలో అక్కడ ఉన్నవారు నన్ను లెవనెత్తి నా బండి బైబిల్ బ్యాగు భద్రపరచినప్పటికి తీసుకొని నాపాదములకు డ్రెస్సింగు చేసి ఇంటిలో అప్పగించారు. ఆ దినము సంఘ విశ్వాసులు ఎదురుచూస్తున్నారు. మా సంఘ కాపరి ఇంకా రాలేదేమని అయినప్పటికి యేసయ్య నా పట్ల

అద్భుతం చేసారు. తెల్లవారితే శనివారం వేకువజామున ప్రార్థనకు మందిరానికి ఇంటి నుండి వెళ్ళవలసి ఉంది. కాని ఇంటి వారు రేపు వెళ్ళవచ్చు ఈ రోజుకి ఆగిపోండి అన్నారు. అయినప్పటికి యేసయ్య నన్ను బలపరుస్తూనే ఉన్నారు. నన్ను బలపర్చు వానియందే నేను సమస్తమును చేయగలను అన్నుడైన శతాధిపతి విశ్వాసాన్ని బట్టి యేసయ్య గొప్పసంతోష సాక్ష్యమిచ్చిన వాక్య సందర్భం గుర్తు చేసారు. వేకువనే మేల్కొని ఇంటి నుండి మందిరమునకు ఒక కిలోమీటరు దూరం ఉన్న మందిరానికి వెళ్లి ప్రార్థనలో పాల్గొనడం ద్వారా లైవ్‌లో వాక్యం వింటున్న విశ్వాసులు నా సాక్ష్యం బహుగా ఆత్మీయతలో బలపర్చబడినట్టు విన్నాం. సంఘ విశ్వాసులు బలపర్చబడినందుకు ప్రభువుకే సమస్త మహిమ కలుగును గాక.

విశ్వాస సహిత ప్రార్థనల ద్వారా గొప్ప విజయము మన సొంతమవుతుందని 1 యోహాను 5:4లో లోకమును జయించిన విజయము మన విశ్వాసమే అని వ్రాయబడినది. అందు యేసు వారి విశ్వాసమును చూచి కుమారుడా ధైర్యముగా ఉండుము నీ పాపములు క్షమింపబడి యున్నవని పక్షవాయువు గలవానితో చెప్పడానికి కారణం ఏమిటి ఆ పక్షవాయువు గలవానిని మంచం ద్వారా నలుగురు వ్యక్తులు ఎంతో పట్టుదలతో శ్రమను ఓర్చుకుంటూ ఏమాత్రము విసుగుదల లేకుండా ఇంటిపై భాగము యొక్క పెంకులు కూడ మంచం దూరనంత సందు చేసి బళా నమ్మకస్థులారా అని ప్రభువు ద్వారా మంచి సాక్ష్యమును సంపాదించిన విశ్వాస వీరులు వీరి శ్రమలతో కూడిన విశ్వాసాన్ని యేసు చూచారు. కాబట్టే పక్షవాయువు గలవానికి విడుదల పొందుకున్నాడు. దేవునికి మహిమ కలుగును గాక. మరియు మన విశ్వాసము ద్వారా మన ఇంటివారికి సంఘానికి మీ యొక్క స్నేహితులకు ఏమైనా మేలు కలుగుతుందా. పాపజీవితంలోనే ఇంకా అవిశ్వాసులుగా బ్రతుకుతున్నారా. అయితే ఈ వాక్యం ద్వారా దేవుడు ఖచ్చితంగా మీతో మాట్లాడుతున్నారు. నిర్లక్ష్యము చేయవద్దని విశ్వాసహీనులై ఉండవద్దని ప్రభువు కల్వరి సిలువ ప్రేమతో మిమ్ములను బ్రతిమిలాడుచున్నాను. విశ్వాస సంబంధులై ఈ నూతన సంవత్సరము యొక్క మొదటి నెల మొదటిదినము మొదలుకొని జీవితాంతము వరకు విశ్వాసమునకు కర్తయైన యేసయ్య మాటకు భయపడుతూ విశ్వాసము ద్వారా హేబేలు మొదలుకొని సమూయేలు ప్రవక్త వరకు ఎలాంటి శూరకార్యములు దేవుడు వారిద్వారా జరిగించారో అంతకంటే గొప్ప కార్యములు నా ద్వారా మీ ద్వారా జరిగించుటకు ప్రతి శోధన, వ్యాధుల నుండి సర్వశక్తిమంతుడైన సకలాశీర్వాదములకు కారకుడైన యేసయ్య మెండైన ఆశీర్వాదములు ఈ నూతన సంవత్సర మంతటిలోను జీవితాంతం వరకు విశ్వాసమనే ఆత్మ ఫలముతో సమృద్ధిగా మిమ్ములను దీవించునుగాక ఆమేన్.



- డా॥ వి. రాజు

# అబ్రహాము దేవుని నమ్మెను

అబ్రహాము యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను అని వ్రాయబడెను. ఆది. 15:6 అబ్రహాము మొదట ఊరు అను పట్టణములో నివసించాడు. ఊరు బబులోను దేశంలో ఒక పెద్ద పట్టణము. చంద్ర దేవతారాధనకు ఇతర దేవతా విగ్రహపూజలకు ఇది కేంద్రం. అబ్రహాము ఊరి వారు విగ్రహారాధకులు. అతని తండ్రి విగ్రహారాధకుడు. యెహోషువా 24:2 కాని అబ్రహాము విగ్రహారాధన చేయలేదు. విగ్రహారాధన తిరస్కరించినందున బాలునిగా అబ్రహాము హింసింపబడిన కథలున్నవి. అబ్రహాము విగ్రహారాధకుడు కాదు గాని అతడు ఒక విగ్రహారాధకపు లోకములో, పర్యావరణ ములో కుటుంబములో జీవించెను.

ఆదిలో మనుష్యుడు ఏకదేవుని కలిగి యున్నప్పటికినీ ఏదేను తోటలో మొదటి మనుష్యుడు ఆ దేవునితో సహవాసము చేసియున్నప్పటికినీ, మనుష్యుని పాపము ఏదేను తోట నుండి అతని బహిష్కారము తరువాత, దేవునితో మనుష్యుడు సంబంధము కోల్పోయి, తన ఉనికి మరియు తన చుట్టూ ఉన్న వాటిని గూర్చిన మర్మముల పరిష్కారము కొరకు అంధ:కారములో కొట్టుమిట్టాడుతూ నెమ్మది నెమ్మదిగా జీవితాధారములుగా అతడు భావించిన ప్రకృతి శక్తులను ఆరాధించుట మొదలుపెట్టెను. లోక జీనముల వాటిపై ఆధారపడియున్నదని భావించబడిన ప్రకృతి శక్తులైన సూర్యుడు, చంద్రుడు, వరుణుడు, అగ్ని మొదలైనవి దైవములు చేయబడెను. వారి బలిశౌర్యములను బట్టి రాజులు దైవములుగా పూజింపబడిరి. అష్షూరు, మర్ధోకు వంటి వంశస్థాపకులు లేక మూల పురుషులు ప్రధాన దేవతలైరి. వారి దేవతలను మరింత సహజ పరచుటకు వారికి రూపములు కల్పించి, విగ్రహములు చేసికొని వాటిని పూజింప మొదలు పెట్టిరి. కల్దీయుల పట్టణమైన ఊరు అనేక దేవుళ్ళు మరియు దేవతలను కలిగియుండెను. చంద్రుడు ఊరు యొక్క ప్రధానదైవమై యుండెను.

అతని కుటుంబముతో సహా అతని చుట్టూ ఉన్న ప్రజలు బహు దేవతారాధకులైనను (బహుశా యెహోవాతో సహా ఆది. 24:31) అబ్రహాము ఏకదేవుడైన యెహోవా యందు నమ్మిక యుంచెను. అయితే అబ్రహాము నిజదేవుని ఎట్లు ఎరుగును? నోవాహు జీవితము అబ్రహాము పుట్టుక వరకు పొడిగింపబడెనని మనము చూడగలము. అబ్రహాము పుట్టిన తరువాత కూడ నోవాహు

65 సంవత్సరములు జీవించెను. ఆది. 5:32; 9:29; 11:10-26. నోవాహు మరియు మెతుషెల 600 సంవత్సరముల పాటు 1సమకాలీకులుగా ఉండిరి. మెతూషెల మరియు ఆదాము 343 సంవత్సరములు సమకాలీకులుగా ఉండిరి. అధిక అయుష్షుతో జీవించిన ఆ కాలపు పితరులు తమ పిల్లలకు, పిల్లల పిల్లలకు ముందటి సంగతులను వాస్తవ గాథలుగా చెప్పియుండుట అతి సహజం. కావున అబ్రహాము సృష్టితో సహా ఏదేను తోటలో ఆదాముతో జరిగినదంతయు మరియు నోవాహు కాలపు జల ప్రళయమును గూర్చియు సృష్టికర్త సర్వశక్తి మంతుడైన దేవుని గూర్చియు తన పితరుల నుండియు, ముఖ్యముగా షేతు నుండియు విని ఉండవచ్చును. వినిన వాటిని అబ్రహాము విశ్వసించెను. ఏలయనగా వినుట ద్వారా విశ్వాసము కలుగును. రోమా 10:17 తాను బాల్యము నుండి వినిన వాటిని బట్టి అబ్రహాము సృష్టికర్త, ఏక దేవుడైన యెహోవా యందు నమ్మికయుంచెను. (హెలీస్ బైబిలు హ్యాండ్ బుక్) అంతేకాక అబ్రహాముకు దేవుడే తన్ను తాను బయల్పరచుకొనెను. దేవుడు తనకి చూపించునట్టి అతనికి తెలియని ప్రదేశమునకు అతడు వెళ్ళవలెనను పిలుపును అతడు అందుకొనెను. అబ్రహాము దేవుని పిలుపును అందుకొని మెసపతోమియలోని కల్దీయులు పట్టణమైన ఊరును వదలి తన కుటుంబముతో సహా హారానుకు వచ్చి అక్కడ నివసించెను. అపో.కా. 7:2-4 తిరిగి రెండవ పర్యాయము అబ్రహాము దేవుని పిలుపును అందుకొని తన భార్యను, తన సహోదరుడి కుమారుడైన లోతును వెంట బెట్టుకొని హారానును విడిచి కానానుకు బయలుదేరి వచ్చెను. యెహోవా నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి ఇంటి నుండియు బయలు దేరి నేను నీకు చూపించు దేశమునకు వెళుళ్ళము. నిన్ను గొప్పజనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా ఉందువు, నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను ధూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదింప బడునని అబ్రహాముతో అనగా యెహోవా అతనితో చెప్పిన ప్రకారము అబ్రహాము వెళ్లెను. లోతు అతనితో కూడ వెళ్లెను. అబ్రహాము హారాను నుండి బయలు దేరినప్పుడు డెబ్బదియైదేండ్లు ఈడుగలవాడు. ఆది. 12:1-4. వృద్ధాప్యమందున్న అబ్రహామునకు సంతానము లేకపోయినప్పటికినీ దేవుని వాగ్ధానము నెరవేరుట అసాధ్యమని పించినప్పటికినీ అబ్రహాము ఏ మాత్రము సందేహింపక దేవుని నమ్మెను.

అబ్రహాము విశ్వాసమును గూర్చి హెబ్రీ గ్రంథకర్త ఇట్లు వ్రాసెను. అబ్రహాము పిలవబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి, తాను

స్వాస్థముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్లెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలు వెళ్లెను. హెబ్రీ 11:8 అతడు ఏండ్లు గడచిన వృద్ధుడైనప్పటికినీ అతని గర్భవాసమున పుట్టబోవుచున్నవాడు అతనికి వారసుడగునని యెహోవాను నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను. ఆది. 15:6, రోమా 4:3, గలి 3:6, యాకోబు 2:23, దేవుడు అబ్రహాముతో అతని ఏకైక అత్యంత ప్రియ కుమారుడైన ఇస్సాకును మోరియా దేశమునకు తీసికొని వెళ్లి అక్కడ యెహోవా చెప్పు పర్వతములలో ఒకదానిపై దహనబలిగా అర్పించుమని చెప్పెను. అబ్రహాము దేవుడు ఆజ్ఞాపించిన రీతిని తన ప్రియకుమారుని తీసికొని వెళ్లి మోరియాలోని పర్వతముపైన ఇస్సాకును బలి ఇవ్వబోగా యెహోవా దూత అతనిని ఆపి ఇస్సాకుకు బదులుగా ఒక పొట్టేలును దహనబలిగా అర్పించునట్లు చేసెను. యెహోవా దూత తిరిగి అబ్రహామును పిలిచి ఇట్లనెను. నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్యవెనుక తీయక ఈ కార్యము చేసినందున నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రముల వలెను సముద్ర తీరమందలి ఇసుక వలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను. నీ సంతతివారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదింపబడుదురని నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెను. ఆది. 22:1-18

అబ్రహాము యొక్క గుర్తింపును ఒక్కమాటలో చెప్పవలెనన్న “విశ్వాసము” అని చెప్పవచ్చును. దేవుని వాగ్దానముల యందు అబ్రహాము యొక్క విశ్వాసము అతనిని ఊరు మరియు హారాను యొక్క నగర జీవనశైలి నుండి కానాను ప్రదేశములోని దాదాపు సంచార జీవన శైలికి మార్చివేసెను. ఆది. 15:7, నెహెమ్యా 9:7, అ.పో.కా. 7:2-4 దేవుని వాగ్దానముల యందలి ఇదే విశ్వాసము అబ్రహామును నిస్వార్ధముగా లోతు ఇష్టమైన పచ్చని ప్రాంతమును అతడు కోరుకొను అవకాశమును ఇచ్చునట్లు చేసెను. ఆది. 13 అదే విశ్వాసము అబ్రహాము మెల్కిసెదెకుకు దశమభాగము ఇచ్చునట్లు చేసెను. ఆది. 14:19-21 యుద్ధము యొక్క దోపుడు సొమ్ముతో భాగము తిరస్కరించునట్లు చేసెను. ఆది. 14:21-24 ఆ విశ్వాసమే తానును తన ఇంటి వారందరు సున్నతిపొందుటలో ఆది. 17:23-27 హాగరును ఇష్మాయేలును పంపివేయుటలో ఆది. 21:8-14, అతని ప్రియకుమారుడు మరియు వాగ్దాన వారసుని బలి ఇచ్చుటకు సిద్ధపడుటలో ఆది. 22:1-18, దేవుని ఆజ్ఞలకు వెనుతియ్యని అతని విధేయతను వివరించును. అబ్రహాము జీవితములో ఆది నుండి అంతము వరకు అతనిని నడిపించిన శక్తి దేవునియందలి అతని విశ్వాసమే.

అయితే అబ్రహాము దేవుని ప్రశ్నించని సందేహపడని విశ్వాసి అని చెప్పజాలము. కొన్ని సందర్భములలో అబ్రహాము దేవుని ప్రణాళికల సత్కరతను ప్రశ్నించుట మనము చూడగలము. అది తన స్వంత వ్యక్తిగత పరిస్థితులు కావచ్చును. ఆది. 15:2-3 లేదా ఇతరులతో దేవుని వ్యవహారములకు సంబంధించినవి కావచ్చును. ఆది. 18:23-32 అబ్రహామా, భయపడకుము, నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగునని యెహోవా అబ్రహామునకు దర్శనమందు చెప్పగా, అందుకు అబ్రహాము ప్రభువైన యెహోవా నాకేమి ఇచ్చిననేమి? నేను సంతానము లేనివాడనై పోవుచున్నానే, దమస్కు ఎలియాజరే నా ఇంటి ఆస్తికర్తయగును గదా? ఇదిగో నీవు నాకు సంతానమియ్యలేదు గనుక నా పరివారములో ఒకడు నాకు వారసుడగునని చెప్పెను. అంతేకాక కానాను దేశమును నేను ఎట్లు స్వతంత్రించుకొనెదనో నాకెట్టు తెలియునని అతడు యెహోవాను ప్రశ్నించెను. యెహోవా సొదొమ గొమొఱ్ఱలను శిక్షించుటకు బయలు దేరినప్పుడు అబ్రహాము దుష్టులతో కూడ నీతిమంతులను నాశనము చేయుదువా అని ఆయనను ప్రశ్నించి ఆయనతో వాదించి అక్కడ పదిమంది నీతి మంతులన్నయెడల నాశనము చేయనను వాగ్దానమును పొందెను. కొన్ని సందర్భములలో అబ్రహాము స్పష్టమైన విశ్వాసలేమిని కనుబరచెను. అట్లు చేసి శారాను మరియు ఆమెను బట్టి వాగ్దాన సంతానమును ప్రమాదములోనికి నెట్టెను. ఆది. 12:10-20, 20:1-18. దేవుడు శారాను ఆశీర్వదించి ఆమెవలన అబ్రహాముతో చెప్పినప్పుడు అబ్రహాము నవ్వి నూరేండ్ల వానికి సంతానము కలుగునా? తొంబదియేండ్ల శారా కనునా? అని మనస్సులో అనుకొనెను. ఆది. 17:17

దేవుని ప్రణాళికలలో ఖచ్చితమైన మరియు సంపూర్ణ విశ్వాసము వెల్లడి చేయుటలో అబ్రహాము కొన్ని సందర్భములలో విఫలు డైనప్పటికినీ విశ్వాస విషయములో పోటీలేని ఉదాహరణగా అతని స్థానము చెక్కుచెదరదు. రోమా 4:11-12, విశ్వాసమునకు వివాస క్రమముండును. విశ్వాసము అంతకంతకు వృద్ధి చెందును. లూకా 17:5-6, రోమా 1:17. విశ్వాసము గ్రుడ్డి నమ్మకము కాదు. నిజము ఋజువు విశ్వాసములో భాగము. వేచియుండుట నిరీక్షించుట ద్వారా విశ్వాసము రూపు దిద్దుకొనును. హెబ్రీ 11:1 పరీక్ష ద్వారా విశ్వాసము మెరుగవును. 1 పేతురు 1:7 అబ్రహాము దేవుని ఆజ్ఞలకు విధేయత ద్వారా విశ్వాస పరీక్షలను జయించెను. అత్యున్నత విశ్వాస పరీక్షగా తన ఏక కుమారుని బలియిచ్చుటకు వెనుకాడక పోవుట అబ్రహాము విశ్వాసము యొక్క అంతిమ విజయము. అవసరమైన యెడల దేవుడు మృతులను సజీవులను చేయునని విశ్వసించునంతగా

అబ్రహాము దేవుని నమ్మెను. ఆది. 22:5, హెబ్రీ 11:19 ఆదిలో అగపడు అబ్రహాము యొక్క సందేహ స్వభావము అతడు కూడ జయించవలసి వచ్చిన యధార్థ పోరాటములుగా భావించవలెను. (డిక్షనరి ఆఫ్ ది ఓల్ట్ టెస్టెమెంట్ పెంటాలూచ్)

అసాధ్యమని అనిపించినప్పటికినీ అబ్రహాము దేవుని వాగ్ధానముల యందు నమ్మికయుంచెను. మానవ నడవడికకు మాదిరిగా ఉండెను. ఆది 18:1-8 దేవుని యందు భయభక్తులు కలిగియుండెను. ఆది. 22:1-8. దేవుని ఆజ్ఞలకు విధేయుడై యుండెను. ఆది. 26:5 అందుచేతనే ఇశ్రాయేలు యొక్క దేవుడు తరచుగా అబ్రహాము యొక్క దేవుడని పిలువబడెను. ఆది. 26:24 ఇశ్రాయేలీయులు అబ్రహాము యొక్క దేవుని ప్రజలని పిలువబడిరి. కీర్తనలు 47:9 దేవుని ప్రజల చరిత్రలో అబ్రహాము ఎంత ప్రాముఖ్యమైన వ్యక్తి అనగా వారు ఆపదలో ఉన్నప్పుడు అబ్రహాముతో ఆయన చేసిన నిబంధనను జ్ఞాపకము చేసుకొనవలెనని ఇశ్రాయేలీయులు దేవునికి మొఱ్ఱపెట్టిరి. నిర్గమ 32:13, ద్వికా. 9:27, కీర్తనలు 105:8,9 క్రొత్త నిబంధనలో అబ్రహాము విశ్వాసమునకు మాదిరిగాను క్రైస్తవ నడతకు ఉదాహరణగాను చూపబడెను. గలతి 3:6-9 విశ్వాసులందరి ఆత్మీయ తండ్రిగా చూపబడెను. మత్తయి 3:9, లూకా 13:16 రోమా 11:1

అబ్రహాము విశ్వాసమే దేవునితో అతడు గొప్ప సన్నిహిత సంబంధము కలిగియుండుటకు కారణమయ్యెను. యెహోవా నేను చేయబోవు కార్యము అబ్రహామునకు దాచెదనా? అబ్రహాము నిశ్చయముగా బలముగల గొప్ప జనమగును. అతని మూలముగా భూమిలోని సమస్త జనములు ఆశీర్వదింపబడును. ఎట్లనగా యెహోవా అబ్రహామును గూర్చి చెప్పినది అతనికి కలుగజేయునట్లు తన తరువాత తన పిల్లలను తన ఇంటివారును నీతి న్యాయములు జరిగించుచు, యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారి కాజ్ఞాపించునట్లు నేనతని నెరిగియున్నాను. ఆది. 18:17-19 ఇవి అబ్రహామును గూర్చి దేవుడైన యెహోవా పలికిన మాటలు, దేవునితో అబ్రహాము ఎట్టి సంబంధము కలిగియుండెనో ఈ మాటలు తెలియజేయును. అబ్రహాము దేవుని స్నేహితుడని చెప్పబడెను. 2దిన. 20:7 యెషయా 41:8, యాకోబు 2:23

అబ్రహాము క్రైస్తవులకు విశ్వాస విషయములో మాదిరిగా ఉన్నాడు. మనము అబ్రహాము వలె దేవునియందు విశ్వాసముంచవలెను. విశ్వాసము క్రైస్తవ జీవితమునకు అతి ప్రాముఖ్యము. విశ్వాసము ద్వారా మనము రక్షింపబడుదుము. ఎఫెసి. 2:8 విశ్వాసము స్వస్థత తెచ్చును. మత్తయి 9:22, యాకోబు, 5:15 విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. హెబ్రీ 11:6 నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును. విశ్వాసము అంతకంతకు పరిపూర్ణము కావలెను. హబక్కూకు 2:4, రోమా 1:17

-పాస్టర్ పి. ఐజక్

# దేవుని మాట

**నీవు మాట మాత్రము సెలవిమ్ము** - మత్తయి 8:8

క్రీస్తు నందు అత్యంత ప్రియులైన సిలువనీడ పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీ అందరికి క్షేమాభివృద్ధి కలుగును గాక. మన ప్రభువైన యేసు క్రీస్తు మాటలు జీవము గలవి, శక్తిగలవి, విడుదల స్వస్థతను అనుగ్రహించే మాటలని దైవలేఖనాలు మనకు తెలియ జేయుచున్నవి.

యేసు క్రీస్తు మాటలు శక్తిగలవి ఆయన నోటి మాటలు దురాత్మలను పారద్రోలును. అందుకు దేవుని వాక్యము ఇట్లు చెప్పుచున్నది. ఆయన మాట వలన దయ్యాలను వెళ్ళగొట్టుచు, రోగులనెల్లా స్వస్థపరచుచున్నాడు, మత్తయి 8:17 ఆయన మాటకు గాలియు, సముద్రము తుఫానులు లోబడుచున్నవి. మార్కు 4:39-40,41. ఆయన జీవముగల మాటతో నాలుగు రోజుల క్రిందట మృతుడైన లాజరును సమాది నుండి బయటకు రప్పించాడు. యోహాను 11:43, 44. ప్రభువు నోటిమాటకు ఇంత శక్తి ఉండుటకు కారణమేమి ఆయన పరిశుద్ధుడు, పరిశుద్ధాత్మపూర్ణుడు ప్రార్ధనాపరుడు తండ్రి చిత్తానికి విధేయుడు ఆయన తండ్రి మాటకు లోబడిన వాడు గనుక ఆయన నోటిమాటకు సమస్తము లోబడుచున్నవి ఆయన పరిశుద్ధుడు ఆయన పలుకు పరిశుద్ధము తన నోరు ఎప్పుడు తండ్రిమాటలనే పలుకునది. ఆయన నోటి మాటలు దయగల మాటలు మధురమైన మాటలు జాలి కనికరము గలమాటలు, వంచన మాటలు , వ్యర్ధమైన మాటలు ఎన్నడూ రాలేదు. ఆయన నోటిలో నుండి వచ్చేమాటలు ఎల్లవేళలా మానవులను బ్రతికించే జీవపు మాటలు ఆయన నోట నుండి వెలువడినాయి. ఆయన తన శిష్యులతోను ప్రజలతోను పరిశుద్ధమైన మాటలనే పలికినాడు. ప్రభువు అపవిత్రులైన భక్తిహీనులతో తర్కించలేదు, వాధించలేదు, చాలా క్లుప్తముగాను ఒకటి రెండు మాటలు మాత్రమే పలికియున్నాడు. భక్తి హీనుల యొద్ద యేసయ్య మౌనముగా ఉన్నాడని పేతురు వ్రాసియున్నాడు. 1 పేతరు 2:21, 23 ప్రదానయాజకుడు మరియు పిలాతు యేసును ప్రశ్నించి నప్పుడు వారికి ఏమియు ఉత్తరమియ్యక మౌనముగా ఉన్నాడు.

అందుకు వారు ఆశ్చర్యపడిరి అని చదువ ుచున్నాము మత్తయి 27:12-14 పిలాతు ప్రభువుతో నీవు ఉత్తరమేమియు చెప్పనా? నిన్ను

సిలువ వేయుటకును విడిపించుటకును నాకు అధికారము కలదని చెప్పాడు. అందుకు ప్రభువు క్లుప్తముగా "పై నుండి అధికారము ఇయ్యకుంటే నీవు నన్ను ఏమియు చేయలేవని చెప్పాడు యోహాను 19:10-11 ప్రభువు పిలాతు నొద్ద నిలువబడిన సమయములో వేలకొలది ప్రజలు ప్రభువుపై పలుకరములుగా నిందారోపణలు చేయు చుండిరి. వారు విపరీతమైన ఆసూయ ద్వేషములతో ప్రభువును సిలువ వేయుము. సిలువ వేయుము అని కేకలు వేయుచున్నారు. వారు ప్రభువును దయ్యము పట్టినవాడని వెఱ్ఱివాడనియు మోసగాడని పిచ్చివాడని దయ్యముల అధిపతియని ఇలా పలురకాలుగా నిందించుచున్నారు. అందరు వారి నోటికి వచ్చినట్లు మాట్లాడినారు. ఇదే ప్రభువు నోటి మాటలో ఉన్న పరిశుద్ధ దైవశక్తి. అవును ప్రభువు రాత్రి అంతయు ఓలీవకొండపైకి వెళ్ళి తండ్రికి ప్రార్థన చేసిన నోరు అది దేవునితో మాటలాడిన అతిపరిశుద్ధమైన నోరు అది. అందువలన ప్రభువు భక్తిహీనుల వలన తన నోరు అపవిత్రపడ కుండునట్లు జాగ్రత్తపడుచున్నాడు. సాతానుడు తన మనుష్యుల ద్వారా ప్రభువు నోటిని తెరిపించి అపవిత్ర పరచడానికి ఎన్నో ఉపాయములు పన్ని ఉన్నాడు. అందునిమిత్తము పలురకములైన మనుష్యులను ప్రభువుపై ప్రయోగించాడు. అయితే ప్రభువు ప్రజల మాటల వెనుక దాగియున్న దయ్యాలశక్తిని సాతానుశక్తిని యుక్తిని కనిపెట్టి మౌనయుద్ధం చేసియున్నాడు. ప్రభువు మాట్లాడిన ప్రతి మాట శత్రువును కాల్చే నిప్పుకణము వంటిది. అది అతిపరిశుద్ధమైనది. అవి రత్నములు ముత్యములకంటే శ్రేష్ఠమైనవి ప్రభువు ఏ మాటను వ్యర్థముగా పలుకలేదు. అందువలననే ప్రభువు మాటలు దురాత్మలను పారద్రోలేవి.

ప్రభువు ప్రతి మాటను పూర్ణవిశ్వాసముతో పలుకుచున్నాడు. ఆయన మాటలో సందేహం సంశయం లేదు. ప్రభువు కానానులో జరుగు వివాహమునకు వెళ్ళినప్పుడు అక్కడనున్న వారికి ద్రాక్షారసము లేక పోగా అక్కడ నిలిచియున్న పరిచారకులతో రాతి బానలలను నీళ్ళతో నింపుడని చెప్పెను. వారు నింపిన తరువాత మీరిప్పుడు ముంచి విందు ప్రధాని యొద్దకు తీసుకొని పొండని చెప్పెను వారాలాగు చేసినప్పుడు ఆ నీళ్ళు స్వచ్ఛమైన ద్రాక్షారసముగా మారిపోయెను. యోహాను 2:1-10

ఆ పరిచారకులు కూడా ప్రభువు మాటలను సందేహించకుండా ప్రభువు చెప్పినట్లు చేసినారు. వారు అవిశ్వాసముతో ఇలా పలుకలేదు. ద్రాక్షారసము లేదని వారు చెప్ప చుండగా నీళు ళ తీసికొని వెళ్ళుమని ప్రభువు చెప్పుచున్నారేమి? విందు ప్రధాని మమ్మును చూచి ద్రాక్షరసము తీసుకొని రాకుండా నీళ్ళు తెచ్చారేంటి అని ప్రశ్నిస్తే అప్పుడు మేము ఏమి జవాబు చెప్పాలి. మేము

అవమానపడవలసి వస్తుంది గదా? అని సంశయము పడలేదు. వారు ప్రభువునకు ఎదురు పలుకలేదు. వారు ప్రభువు పలికిన విశ్వాసపు మాటలను నమ్మి అలాగు చేసిరి అప్పుడు నీరు ద్రాక్షారసముగా మారెను. ఇదే విధముగా ప్రభువు పేతురుతో నీవు దోనెను లోతుకు నడిపించి వల వేయుమని చెప్పారు. లూకా 5:4 అయితే పేతురు మొదట కొంచెం సందేహించి ప్రభువా రాత్రంతయు ప్రయాసపడితిమి ఒక చేప కూడా దొరకలేదే అయినను నీ మాట చొప్పున వల వేయుదునని చెప్పి వల వేసియున్నాడు. అప్పుడు దోనె నిండుగా చేపలు పడెను. అవును ప్రభువు పలుకులన్నియు విశ్వాస పూరితమైనవి. ఆ మాటలకు విధేయులైన వారికి అద్భుతములు స్వస్థతలు ఆశ్చర్యకార్యములు జరుగుతాయి. మరియొకసారి ప్రభువు వాక్యము వినుటకు వచ్చియున్న వేలమంది ప్రజలకు ఆహారము లేనప్పుడు కేవలం అయిదు రొట్టెలు రెండు చిన్న చేపలు మాత్రమే ఉన్నప్పుడు ప్రభువు తన శిష్యులతో పలుకుచున్నాడు. ఇప్పుడు జనులను పచ్చికమీద పంక్తులు పంక్తులుగా కూర్చుండబెట్టుడని చెప్పెను. అప్పుడు శిష్యులు ప్రభువు మాటను సందేహించి ఇట్లు పలుకలేదు. ప్రభువా అయిదు రొట్టెలు రెండు చిన్న చేపలే కదా ఉన్నది ఇంత మందికి వేలమందికి పంక్తులుగా కూర్చుండ బెట్టిన తరువాత మనము వారికి ఆహారము వడ్డించలేకపోతే పరువు పోతుంది అని చెప్పలేదు. వారు ప్రభువు మాటకు లోబడినారు, ప్రభువు యొుక్క విశ్వాసపు మాటలకు వారి విశ్వాసమును చేర్చిరి అప్పుడు వేల కొలది ప్రజలు తిని తృప్తి పొందగా మిగిలిన రొట్టెలు 12 గంపలు ఎత్తిరి మార్కు 8:6-8

మరొక సమయములో ప్రభువు యొద్దకు 10 మంది కుష్ఠరోగులు రాగా ప్రభువు వారిని వెంటనే స్వస్థపరచలేదు గాని, మీరు వెళ్ళి మీ దేహమునును యాజకునికి కనపరచుకొనుడి అని చెప్పారు. అప్పుడు ఆ కుష్ఠరోగులు ప్రభువు మాటను సందేహించకుండ నీ దగ్గరకు మేము వస్తే నీవు మమ్మును యాజకుని దగ్గరకు వెళ్లండి అంటున్నారు అని ఎదురు చెప్పక ప్రభువు మాటకు లోబడి వెళ్ళుచుండగా శుద్ధులైరి. లూకా 17:14 మరియు ఒక శతాధిపతి కున్న విశ్వాసము ఇశ్రాయేలీయులందరి విశ్వాసము కంటే గొప్ప విశ్వాసమని ప్రభువు చెప్పాడు. విశ్వాసము విషయములో ఆ శతాధిపతి ప్రభువు వలన పేరు పొందినాడు. అందుకు కారణమేమి? అతడు యేసు ప్రభువు మాటలు శక్తి గలవిగాను అద్భుతములు జరిగించునవిగాను రోగులను స్వస్థపరచునవిగాను మృతులను సజీవులనుగా చేయునవిగాను ఉన్నవి అని అతడు యేసును నమ్మాడు గనుక అందుకే అతడు “ప్రభువా మాట మాత్రము సెలవిమ్ము” అప్పుడు నా దాసుడు

బాగుపడును అని చెప్పుచున్నాడు. అందుకే ప్రభువు అతని విశ్వాసమును చూచి ఆశ్చర్యపడినాడని చదువుచున్నాము. మత్తయి 8:8-10 గనుక ఆయన మాటలు అద్భుతములు చేయును మృతులను లేపును లేనివాటిని ఉన్నట్లుగా పిలుచును శూన్యములో నుండి సమస్తమును సృజించినవాడు. యోబు అన్నాడు ఆయన మాటలు పవిత్రమైనవి లేళ్లను ఈనజేయును వృక్షములను విరచును సముద్రమును భూమిని అరణ్యమును సూర్యచంద్ర నక్షత్రములను అంతరిక్షమును కదలించునది ఆయన శక్తిగల మాట మహాత్మ్యముగల మాట చేత సమస్తము కలిగించిన ఆయన శక్తిగల మాటలను నమ్మి ఆయన మాటకు లోబడి జీవించే కృప ప్రభువైన యేసుక్రీస్తు మనకు దయచేయునుగాక! ప్రభువు మాటలకు మన విశ్వాసము జోడించి అద్భుతము చూచుదుము గాక! ఆమేన్


# ఐనోను ప్రార్థనా మందిరము

**తెలుగు ఆరాధన సమయము :**
**ప్రతి ఆదివారము ఉ॥ గం॥ 10.00 నుండి మ॥ గం॥ 12.30 వరకు**
**ఆరాధన నడిపించువారు :**
**ఫస్ట్ పాస్టర్ వేజండ్ల నాగేశ్వరరావు గారు**

**ప్రార్థన అవసరతల కొరకు**
**సెల్ : 9494949199 కి కాల్ చేయవచ్చును.**
whatsapp number 9494949199 truevine ministries group
**లో సభ్యులుగా చేరండి**

**సిలువ నీడ పత్రిక** Online **లో చదువుటకు** www.aenonchurch.org login **అవ్వండి**
**ప్రియ చదువరీ ఈ శీర్షికలో మీకు ఆధ్యాత్మికంగా ఉపయోగపడిన సందేశము గూర్చి మీరు మాతో పంచుకోదలచిన యెడల ఈ క్రింది చిరునామకు పంపగలరు**
**మీరు ఈమెయిల్ చేయదలచిన యెడల** tvmhyd@gmail.com **కి చేయగలరు.**

---

**ప్లాట్ నెం. 469, సెక్రటేరియేట్ హిల్స్(డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్)కాలనీ, నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము**

-పాస్టర్. ప్రభాకర్

# మండు... మండించు

పౌలు రోమా పత్రికను క్రీ॥శ॥ 57లో రోమ్‌లోని పరిశుద్ధులకు రాశాడు. పౌలు పత్రికలలో పెద్దది, వేదాంతపరమైనది, ప్రభావసహిత మైనది రోమా పత్రిక మొదటి 11 అధ్యాయాలలోని సైద్ధాంతిక సారాంశము -అందరూ పాపులే, దేవుని ఉగ్రతకు తగినవారే; అయినా దేవుని కృప యేసు క్రీస్తునందు విశ్వాసముంచు ప్రతివానిని ఉచితముగా నీతిమంతులుగా తీర్చి నిత్యజీవానికి సిద్ధము చేసింది. 12వ అధ్యాయము నుంచి పత్రిక చివరివరకు ఒక విశ్వాసి తాను విన్న సిద్ధాంతసత్యాలకు స్పందన తన ఆచరణాత్మక నడవడిక ఎలా ఉండాలో రాస్తున్నాడు. వాటిలో ఒక ఆచరణాత్మక ఆజ్ఞ ఏంటంటే ఆసక్తివిషయంలో మాంద్యులుకాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి.

**1. ఆసక్తి విషయంలో మాంధ్యులుకాక :**

మండుతూ మండించాలన్న తీవ్ర ఆవేశాసక్తి వున్న క్రైస్తవులు తమ తమ ఉద్యోగ విధులు, కర్తవ్య నిర్వహణలో అలసత్వాన్ని, సోమరితనాన్ని ఎంతమాత్రం కలిగి ఉండటానికి వీల్లేదు. మొట్టమొదటిగా ఈ భూమ్మీద మన దేవుడు పనిచేసిన దేవునిగా పరిచయమయ్యాడని మరచిపోకూడదు. (ఆది. 1:1-15) పనిచేయుట కర్తవ్యం మాత్రమే కాదు, అది దైవికం కూడా. పని దేవుడు కాదు. కాని పనిని దేవునికి ఆరాధనగా అర్పించాలి.

మార్టిన్ లూథర్ అంటారు ప్రభువు మహిమకోసం నీవు ఆవుపాలు పితుకవచ్చు, టాయిలెట్స్ కడగవచ్చు, ఏం? ఎందుకని? మనం ఏంచేసినా మనుష్యులకోసం అన్నట్టుకాక ప్రభువు కోసం అన్నట్టు మనస్ఫూర్తిగా చేస్తే (కొలస్సీ 3:23) ఆ పని గురించిన నీదృక్పథం ప్రభువుకు ఇంపైన ఆరాధన అవుతుంది. విశ్వాసులైనవారు చదువులైనా, ఉద్యోగాలైనా సంఘములో ఏ బాధ్యత అయినా మనుష్యుల మెప్పుకోసమే, గుర్తింపు కోసమో కాక ప్రభువు కోసమే చేయాలి. దేవుని మహిమకోసమే చేయాలి. (1 కొరింథీ 10:31)

మండడం, మండించడం రెండూ పనులే; అవి ప్రభువు కోసమే అయినప్పుడు అందులో 'ఆరాధన' వుంది. మండేవారిలో మందమతి దూరమౌతుంది. ఆసక్తి చేరువౌతుంది. మండే మంట ప్రక్కనున్న దేన్నైనా ముట్టించుకొంటూ పోతుంది. ప్రభువు కోసం రగిలేవారు వారిపని పాటల్లో ముమ్మరముగా ఉంటూ మాదిరి

జీవితంతో ఇతరులను ప్రేరేపిస్తారు.

**2. ఆత్మయందు తీవ్రత గలవారై**

ఒక విశ్వాసి ఆత్మలో ఉండాల్సిన తీవ్రత బాష్పీభవన స్థానానికి చేరినప్పుడు మరిగి కాగేవారు, ఎర్రగాకాలి సమ్మెట దెబ్బకు సిద్ధమైన ఏదైనా ఒకలోహం... ఇలా వాటి తీవ్రత గురించి చెప్పేటప్పుడు అన్న పదం సామాన్యముగా వాడతారు. ఈ తీవ్రత ఒక అత్యంత ప్రజ్వలిత ప్రకాశించేస్థితి (గ్లోయింగ్) స్థితి అలెక్సంద్రియవాడైన అపొల్లో తన ఆత్మయందు తీవ్రత గలవాడై యేసు గూర్చిన సువార్తను బోధిస్తూ, సమాజమందిరములో ధైర్యముగా మాట్లాడేవాడు (అ.పో.కా 18:24-23) అని వ్రాయబడింది. ప్రభువు కోసం మనం చేసేపనుల్లో ఇట్టి తీవ్రత వుండాలని అర్థం.

'ప్రభువు కోసం గొప్ప కార్యాలు తలపెట్టు' అన్నప్పుడు విలియం కేరిలో ఈ శిఖరస్థాయి తీవ్రత కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అందుకే ఆయనలో అలుపెరగని పోరాటం, సాధించాలన్న తపన, తుదముట్టించాలన్న వాంఛ, సవాలక్ష ఆటంకాలు వున్న అవేవీ ఆయన్నీ ఆపలేకపోయాయి.

అగాధమంతా కృంగుదల ఆయన్ని అదిమిపట్టి ఉంచలేకపోయింది. ఆధునిక ప్రేషితోద్యమానికి పితామహుడుగా, భారత క్రైస్తవ సంఘానికి ఆద్యుడుగా చిరస్థాయిలో కీర్తిపొందుకున్నాడు. ఈ తీవ్రత మేము దేవుని మహిమ కోసం కాలిపోవడానికైనా సిద్ధమే అంటుంది. (దానియేలు 3:17) జీవముగల దేవుని సాక్ష్యార్థమై సింహాలచే చీల్చబడటనికైనా సిద్ధమే అంటుంది. (దానియేలు 6:13) బ్రతికితే ప్రభువుకోసం బ్రతుకుతా; చావైతే మరీ మంచిది, ఆయనతో సదాకాలము జీవిస్తాను అంటుంది. (ఫిలిప్పీ 1:21) ఇలాంటి తీవ్రత మనలో కూడ కలగాలని దేవునికి ప్రార్థన చేద్దాం.

**3. ప్రభువును సేవించుడి**

మన చేతికి అప్పగించబడిన ప్రతి పనిని అత్యంత రోషావేశంతో సమాజరక్షణకై, క్రైస్తవ సంఘ ఉజ్జీవ, ఉత్తేజాలకై ప్రభువు కోసమన్నట్టు దేవుని మహిమార్థమై నమ్రతతో, నమ్మకత్వముతో చేయడమే ప్రభువును సేవించుట (1 కొరింథీ 4:1-2) కడవరకు సేవించాలి. బహుమానము పొందునంతగా (ఫిలిప్ప 3:14) సేవించాలి. సమయము ఉండగానే సేవించాలి. వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలు అట్టి పరిచర్యలో ప్రభావితమై రూపాంతరం చెందాలి. పౌలు, బర్నబాలు అట్టి స్ఫూర్తిదాయకము నమ్మకత్వం పరిచారకులకు మంచి ఉదాహరణలు, నమ్మకమైన పరిచర్యలో మనుష్యులు కాదు, ప్రభువే ఘనపరచబడతాడు.

ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత కలిగిన పరిచారకులు

శ్రమలలో కూడా సువార్త సాక్ష్యము ముందుకు తీసుకువెళ్తారు. సంఘము చెదరిపోకుండా ఆత్మ కలిగించు ఐక్యత కోసం శ్రమిస్తారు. దైవిక నాయకత్వములో సంఘము ఎదుగునట్లుగా వచ్చేతరమునకు బాటవేస్తారు. ప్రభువుకు ఆయన సంఘానికి జవాబుదారులుగా ఉంటారు.

మహిమ ఘనత మెప్పులు తాము దొంగిలకుండా ప్రభువుకు ఆపాదిస్తారు. ప్రభువుచేత భళా నమ్మకమైన మంచి దాసుడా అని ప్రశంసలు పొందుకుంటారు. బాప్తిస్మమిచ్చు యోహానులా మండుతూ ప్రకాశిస్తారు. (యోహాను 5:35), మండుతూ మండిస్తారు.

**ఆసక్తిని ఆత్మయందలి తీవ్రతను హరించే కారణాలు :**

**ఒప్పుకొనిన పాపం :** ఒప్పుకొనిన పాపం నిన్ను అనుక్షణం అపరాధిగా నిలబెడుతుంది. పాపాన్ని సమర్థించుకొనే ఏ ప్రయత్నమైనా ప్రమాద భరితమే. దావీదు అంటాడు-నా అపరాధము నేను మోయలేనంత బరువుగా నామీదవుంది. దాని చేత మిక్కిలి కృంగియున్నాను, దు:ఖక్రాంతుడనై ఉన్నాను. (కీర్తన 38:4,6) అపరాధ భావన, ఉత్సాహము రెండూ కలిపి వుండవు. అలాగే అపరాధ భావన, గాఢాసక్తి ఒకే చోట కలసి వుండలేవు. మనం మన పాపములను ఒప్పుకొంటే దేవుడు నమ్మదగినవాడు కాబట్టి ఆయన మనపాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేస్తాడు. (1 యోహాను 1:9)

అత్మనింపుదలగల వ్యక్తి సంఘ సంగీత బృందములో పాడకపోవచ్చు, సండేస్కూల్‌లో బోధించకపోవచ్చు. కాని, తనకు తెలిసిన పాపములో మాత్రం కొనసాగలేడు (1 యోహాను 3:9) నీ నుండి ప్రభావం బయటకు ప్రసరించాలంటే నీ ప్రతి రహస్య పాపాన్ని ప్రభువుముందు ఒప్పుకో, ఒప్పుకొనని పాపం నీలో ఆత్మతీవ్రతను అర్పేస్తుంది.

**2. సహవాస రహిత జీవితం :**

చార్లేస్ హెచ్. సర్జన్ అంటారు "క్రైస్తవ సహవాసాన్ని అపవాది ద్వేషిస్తాడు. క్రైస్తవులను విడగొట్టడం వాడి పని విశ్వాసులను ఒకరికొకరు దూరం చేసే ఏ ప్రయత్నాన్నైనా సాతాను ఆస్వాదిస్తాడు. పరిశుద్ధుల సహవాస ప్రభావాన్ని మనకంటే సాతానుడు బాగా అంచనా వేస్తాడు. ఐక్యతలో బలం వుంది కాబట్టి విభజన కోసం వాడు శతధా ప్రయత్నిస్తాడు. సహవాసములో మనం ఒకరి ఆత్మీయ జీవితాల్లో మరొకరం తొంగి చూసుకొంటాం. ఒకరి కొకరు సహకరిస్తూ ప్రార్థించుకొంటాం. ఒకరి యెడల మరొకరు శ్రద్ధాసక్తులు కలిగియుంటాము.

ప్రేమ కలిగి సత్యము చెప్పుచూ అన్ని విషయాలలో ఎదగటానికి అవసరమైన చక్కని సహవాసవేదిక క్రైస్తవ సంఘమే. (ఎఫెసీ 4:15) అవసరానుకూల ప్రోత్సాహం

దిద్దుబాటు రెండూ దొరికేది సంఘ సహవాసంలోనే అందుకే సంఘముగా క్రమంగా సమకూడటం మనకివ్వబడిన కట్టుదిట్టమైన ఆజ్ఞ (హెబ్రీ 10:24-25) సహవాసం ద్వారా నీవు మండించుడి ఆత్మలో తీవ్రత కలిగి ఉండగలవు.

**3. వాడని తలాంతులు :**

రక్షించబడిన ప్రతి విశ్వాసికి పరిశుద్ధాత్ముడు ఏదో ఒక కృపావరమును అనుగ్రహిస్తాడు. ఆ కృపావరముల జాబితా వాటి విశేషములు 1 కొరింథీ 12, రోమా 12, 1 పేతురు 4వ అధ్యాయములలో వున్నాయి. సంఘ పరిధిలో ఒకరి సంక్షేమం కోసం మరొకరు వారి వారి కృపావరాలను వినియోగించాలి. నీ కృపావరమేదో నీవు గుర్తించి దానితో ఇతరులకు ఉపచారం చేస్తున్నప్పుడు దేవునికి మహిమ కలుగుతుంది. (1 పేతురు 4:11). నీలో కృపావరం వుందంటే నీవు దేవుని స్వభావ-ప్రతిబింబాన్ని నీలో మోసుకొని తిరుగుతున్నావని అర్థము. ఆత్మవరం నీకు సంబంధించి నీలో ఉంచబడిన దేవుని నమూనా కాబట్టి దాన్ని వాడుతున్నప్పుడు నీలో "తీవ్ర ఉత్సాహావేశాలు" ఆనంద సంతృప్తులు కలుగుతాయి. నీకివ్వబడిన ఆత్మవరం నిన్నూరూపుదిద్దుతుంది. నీవు ఉపచారం చేసినవాళ్ళకూ ప్రయోజనకరమౌతుంది. నాయకత్వవరం వున్నవాళ్ళు సమస్యకు పరిష్కారమార్గాన్ని అన్వేషిస్తారు. విజ్ఞాపనవరం వున్నవాళ్ళు దానికోసం మనం ప్రార్థన చేద్దాం రండి అంటారు. నీ ఆత్మవరమును నీవు మూత వేసి పెడితే నీలో 'ఆత్మతీవ్రతను' కోల్పోతావు. ఆ స్థితిలో ప్రభువు కోసం మండాలన్న ఆలోచన ఆవిరైపోతుంది.

**4. అపరిష్కృత వివాధము :**

విరోధాలు, ఘర్షణ, మన:స్పర్ధలు, ఇవి మనలోని ఉత్సాహ శ్రద్ధలను హరించివేస్తాయి. క్రోధము, ఈర్ష్య, తిరస్కారము ఈ ఉద్రేకాలు మనలోని ఆత్మావేశాన్ని నిలువునా కూల్చేస్తాయి. మూఢుడు క్రోధము వలన నశిస్తాడు, బుద్ధి లేనివాడు ఆసూయవలన చస్తాడు. (యోబు 5:2) నీ కోపం నిన్నే చీల్చేస్తుంది. (యోబు 18:4) తర్కంగా ఆలోచించినా కూడా ఎవరిమీదనైనా మనకు ఈ తీవ్రత ఉద్రేకాలు వున్నప్పుడు ముందుగా అవి మనలనే దహిస్తాయి. కోల్పోయిన ఆ ఆత్మాని తిరిగి పొందుకోవాలంటే మనముందున్న ఒకే మార్గం 'క్షమించడం' మనసారా క్షమించడం సూర్యుడస్తమించక ముందే ప్రభువును బట్టి మనకోసం వారిని క్షమించి క్రీస్తులో నూతన సంబంధాలను నిర్మించుకోవడం క్షమించడం దైవికము. క్షమించడం అప్పుడప్పుడు చేసేది కాదే, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ మాటల్లో చెబితే అది నిత్య దృక్పథము అయిపోవాలి. యథార్థమైన క్షమాపణ ఇతరులను వెలిగిస్తుంది. వెలుగైయున్న యేసునొద్దకు నడిపిస్తుంది.

-సహో. సువర్ణ రాజు

# నిత్య జీవము

నిత్య జీవము అనగా నిత్యము జీవించడం కాదు గాని మానవునిలో మూడు భాగములు కలవు. 1.శరీరము, 2. ప్రాణము అనగా రక్తము 3. ఆత్మ అనగా శబ్ధము ఈ మూడు భాగముల సమ్మేళనమే మానవుడు

**1. శరీరము:** దేవుడు ఆదామును తన రూపములో మట్టి బొమ్మగా చేసినారు.

దేవుడు ఆదామును సృజించుటకు గాను ఆది. 2:6,7 ప్రకారం ఆవిరి భూమి నుండి లేచి నేల అంతటిని తడిపెను. అనగా దేవుడు ఆదామును తన రూపములో సృజించుటకు గాను నేల అంతటిని తడిపి, ఆ నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములో తన దేవుని నోటి ద్వారా జీవవాయువును ఊదగా నరుడు జీవించు ఆత్మ ఆయెనని దేవుని లేఖనములో బోధించుచున్నది.

ప్రసంగి 12:7 ప్రకారం మన్నయినది వెనుకటి వలె మరల భూమికి చేరును, ఆత్మ దానిని దయచేసిన దేవుని యొద్దకు మరలిపోవును. లేవి. 17:10, 13 వ భాగములలో రక్తము అనగా ప్రాణము మనుష్యుని 3 భాగములు అది 1 శరీరము 2. ప్రాణము 3. ఆత్మ శరీరము మన్నై పోతుంది. ప్రాణము అనగా రక్తము మనుష్యుని ఆత్మ చేత కదిలించబడుతుంది.

ఆత్మ దానిని దయచేసిన దేవుని యొద్దకు చేరుతుంది. ఆత్మకు మరణము లేదు. యోహాను 5:29 ప్రకారము మేలు చేసినవారు జీవ పునరుద్ధానమునకును కీడు చేసినవారు తీర్పుపునరుద్ధానమునకును సమాధులలో నుండి బయటకు వచ్చెదరు. అనగా ఈ ఆత్మకు మరణమేలేదు. ప్రకటన 2:11 మరియు ప్రకటన 21:8 ప్రకారము జయించువాడు. రెండవ మరణము వలన ఏ హాని చెందడు అనగా అతనికి మరణము లేదు. వారు యుగ యుగములు దేవునితో జీవించెదరు.

మానవుని జీవితము కూడా మూడు రకములుగా విభాగించవచ్చును. 1. తల్లి గర్భములోని 9 నెలలు 2. ఈ లోకములో పుట్టినప్పటినుండి చనిపోవు వరకు 3. చనిపోయిన తరువాత నిజమైన జీవితము ఉన్నదని బైబలిల్ లో ఫిలిప్పీ 1:23 ప్రకారము క్రీస్తుతో సదాకాలము జీవించు జీవితము పొలు ఆశించుచున్నట్లుగా చూచుచున్నాము.

ఆ జీవితమే లేనిచో మనము ఈ లోకములో మనుష్యులందరికంటే దౌర్భాగ్యులని 1 కొరింథీ 15:19లో ఈ జీవితాలు మటుకే కాదు మన విశ్వాసము వ్యర్థమే అని చెప్పుచున్నాడు.

మానవుడు ఫస్ట్ అనగా 1వది నమ్మును మరియు 2వది విశ్వచించును గాని 3వది నమ్మలేక పోవుచున్నాడు మరి ఎక్కడికి వెళ్ళును? 1వ

థెస్సలోనికయులకు 4:14 ప్రకారము మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము. దేవునికి స్తోత్రము కలుగును గాక! నిత్య జీవము అనగా సదాకాలము ప్రభువుతో జీవించుట అని అర్థము.

దేవుడు ఏదేను తోట మధ్యలో రెండు వృక్షములు 1. జీవ వృక్షము 2. మంచి చెడుల తెలివినిచ్చు వృక్షములను నేల నుండి మొలిపించెను. ఆది. 2:9 మరియు దేవుడు, ఆ తోటలో ప్రతి వృక్షఫలములను తినవచ్చును. కాని మంచి చెడుల వృక్షఫలములను నీవు తినకూడదు, తినకూడదని ఆజ్ఞాపించి తినిన దినమును నీవు చచ్చెదవని ఆజ్ఞాపించెను. ఆదాము ఆ పండు తిని తినిన దినముననే చనిపోయెను. ఆదాము 930 ఏండ్లు బ్రతికి2 పేతురు 3:8 ప్రకారము తినిన దినముననే చనిపోయెను.

ఆదాము కోల్పోయిన ఆ నిత్య జీవమును దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నిజమైన దేవుడును నిత్య జీవమునైయున్నాడు. సత్యవంతుడైన దేవుని ఎరుగుట వలన ఆయనలో మనముండుట వలన ఆయన మనకు కూడా నిత్య జీవమును అనుగ్రహించును.1 యోహాను 5:20 నిత్య జీవము అనగా సత్య దేవుడైన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము అని యోహాను 17:3లో చూడగలము. యేసుప్రభువు మనకు చేసిన వాగ్ధానాలు ఏమనగా నిత్య జీవము అనుగ్రహిస్తానని చెప్పాడు. 1 యోహాను 2:25 ఆయన కృప వలన నీతిమంతులుగా తీర్చబడాలి.

ఆయనను మనము ఎరుగవలెను

ఆయనలో మనము నివసించవలెను.

ఆయన ద్వారా మన మీద పరిశుద్ధాత్మ సమృద్ధిగా కుమ్మరింపబడాలి. అప్పుడే మనము నిత్యజీవమును గూర్చి నిరీక్షణ కల్గియుందుము. దేవుని ఎరుగు వారు బలముకల్గి గొప్ప కార్యములు చేసెదరు. దేవుడు ప్రేమాస్వరూపి. ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు అని 1 యోహాను 4:8 వచనం మాట్లాడుచున్నది. యేసు ప్రభువు వారు యోహాను 17:3లో అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును నీవు పంపిన యేసు క్రీస్తును ఎరిగియుండుటే నిత్య జీవము. దేవుని ఎరుగుట అనగా దేవుని ప్రేమించుట. దేవుని ప్రేమించువాడు తన సహోదరులని కూడా ప్రేమింపవలెనని ఆజ్ఞను పొందియున్నాడు. 1 యోహాను 4:21 ఆయనయందు విశ్వాస ముంచువాడు నిత్యజీవము గలవాడు. యోహాను 6:40,47,54.

ఆయన యందు విశ్వాసముంచి, ఆయన శరీరము తిని ఆయన రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు.

ఆయన శరీరము అనగా ఆయన వాక్యము తిని ఆయన రక్తము అనగా అనేకుల కొరకు చిందించబడిన నిబంధన రక్తము అనగా మానవులు తమ పాపములు నిమిత్తమై పశ్చాత్తాపపడి ప్రభువు పాదముల దగ్గర కన్నీటితో

ఒప్పుకొనినప్పుడు అప్పుడు యేసు రక్తము ప్రతి పాపమునుండి పవిత్రులునుగా చేయును. ఈ దినములలో రొట్టెను, ద్రాక్షారసమును ఆచారముగా ఆచరించుచున్నారు. గాని నిజముగానైతే మన పాములు ఒప్పుకొనినప్పుడు ఆయన రక్తము (హెబ్రీ 9:14) ప్రకారము క్రీస్తు రక్తము నిర్జీవ క్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మన మనసాక్షిని నిశ్చయముగా శుద్ధిచేయును. అపో. పౌలు హెబ్రీ సంఘముతో మాట్లాడుచున్నాడు. పేతురు కూడా 1 పేతురు 1:18,19 వచనములలో పితృపారంపరచారమైన మీ వ్యర్థప్రవర్తన విడిచిపెట్టునట్లుగా వెండి, బంగారు అనే క్షయమగు వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు. అమూల్యమైన గొర్రెపిల్ల క్రీస్తు యేసు రక్తము చేతను అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్ల క్రీస్తు రక్తము చేత మీరును విమోచింపబడియున్నారని మీరె రుగుదురు.

జీవాహారము నేనే మీ పితరులు 40 సంవత్సరాలు ఆకాశమునుండి దిగి వచ్చిన మన్నా తినినప్పటికి చనిపోయారు. నన్ను తినువాడు ఎల్లప్పుడు జీవించును. నా శరీరము నిజమైన ఆహారము నా రక్తము నిజమైన పానము నేను తండ్రి మూలముగా జీవించుచున్నట్లు మీరు నా మూలముగా జీవించెదరు. యోహాను 6:52-58 ఆయన వాక్యము వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును నీ వాక్యాలు నాకు దొరకగా భుజించితిని యిర్మీయా 15:16. నీ పేరు నాకు పెట్టబడెను. కావున నాకు సంతోషమును, నీ హృదయమునకు ఆనందము కలుగుచున్నవి. నీ హస్త బలమును బట్టి నేను ఏకాకిగా ఉన్నాను. యోహాను 8:30-32లో స్వయముగా యేసు నా వాక్యమందు నిలిచినవారైతే నిత్యము శిష్యులై సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయునని చెప్పెను. యెహెజ్కేలుతో కూడా యెహెజ్కేలు 2:1-3లలో గ్రంథములను భుజించి కడుపునింపుకొనుమని, మత్తయి 4:4లలో మనుష్యుడు రొట్టెవలన కాదు గాని దేవుని నోటనుండి వచ్చు మాట వలన జీవించును. అని అలాగే ప్రకటన 10:10 దేవుని గ్రంథమును యోహాను తినివేసినాడు. మత్తయి 4:16లో అనేక ప్రాంతముల వారు దేవుని వెలుగును చూసారు. పాపము చేయకుండా, నడక సరిగా ఉండాలంటే వాక్యములో నడవాలి. కాబట్టి ఆయన శరీరము తిని ఆయన రక్తముత్రాగుచూ ఉండాలి. యోహాను 10:27,28లలో నా గొర్రెలు నా స్వరము వినును. అవి నన్ను వెంబడిచును. వాటికి నిత్యజీవమిత్తును. అవి ఎన్నటికి నశింపవు. నా చేతిలో నుండి ఎవడును అపహరింపడు అని ప్రభువు తన గొర్రెలతో వాగ్దానాలు చేయుచున్నాడు. నా తండ్రి అందరి కంటే గొప్ప వాడు గనుక పరలోకములో నేను ఉండు స్థలములోనికి నా గొర్రెలకు నివాసములు ఏర్పాటు చేసి తీసుకొని పోవుదునని యోహాను 14:7లో వాగ్దానాలు

చేయుచున్నాడు.

నిత్య రాజ్యపౌరులు ఈ భూమి మీద 7 రకముల విధులుతో జీవితము జీవించెదరు. అప్పుడు వారిని నిత్య జీవము పొందిన వ్యక్తులని గుర్తించవచ్చును. రోమా 8:12-17

**1. శరీరానుసారముగా ప్రవర్తింపరు :** రోమా 8:12 శరీరానుసారముగా ప్రవర్తించుటకు వారు శరీరమునకు ఋణస్తులుకారు. వారు శరీరానుసారులుగా జీవిస్తే ఆత్మలో చనిపోయెదరు. రోమా 8:5 శరీరానుసారులు శరీర విషయముల మీద ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనస్సు పెట్టుదురు. శరీరానుసారమైన మనస్సు మరణము. ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునైయున్నది రోమా 8:5,6 శరీనారుసారమైన మనస్సు దేవునికి విరోధులు. వారు దేవునిని సంతోషపరచనేరరు. గలతీ 5:19 శరీర కార్యములు స్పష్టమైయున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత నిత్యజీవము కల్గిన వారు ఈ భూమి మీద శరీర క్రియలను నశింపచేసి జీవించెదరు రోమా 8:12-17

1. రోమా 8:12 శరీరానుసారముగా ప్రవర్తింపరు ఎందుకనగా శరీరానుసారముగా ప్రవర్తించుటకు వారు శరీరమునకు ఋణస్తులుకారు. ఒకవేళ శరీరానుసారముగా ప్రవర్తిస్తే ఆత్మలో చనిపోతారు. శరీరానుసారులు శరీరవిషయముల మీదనే ఎక్కువగా మనస్సు నిలుపుదురు. శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధులు. దేవుని వారు సంతోషపరచనేరరు. గలతీ 5:19 శరీరకార్యములు సృష్టియైయున్నవి. అవేనగా జారత్వము, అపవిత్రత, కామకత్వము, విగ్రహారాధన, వ్యభిచారము మొదలైనవి చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు. దేవుని ఆత్మ చేత శరీర క్రియలు చంపిన యెడల జీవించెదరు. అపరాదముల చేతను పాపముల చేతను చనిపోయిన మనలను క్రీస్తుతో కూడా బ్రతికించిన ఎఫెసి 2:1 మనము దేవుని ఆత్మ చేత మనలో మిగిలియున్న శరీర క్రియలను క్రయక్రమముగా చంపుతూ జీవించెదరు. కొలస్సీ 3:5 కావున భూమి మీద అయా అవయువములను అనగా జారత్వము, అపవిత్రత, కామతురతను, దురాశను, విగ్రహారాధన యైనను ధనాపేక్షను చంపివేయుడి.

**3వ అనుభవము :** దేవుని ఆత్మచేత నడిపించబడెదరు. యేసు ప్రభువు శిష్యులు మేడగదిలో పరిశుద్ధాత్మను పొందిన తరువాత వారు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడని యేసు ప్రభువులవారు ఆజ్ఞాపించిన తరువాత వారు సత్యముతో స్వతంత్రులైనపుడు మాత్రమే వారు ప్రపంచ దేశాలకు సవార్తను మోసుకుని వెళ్ళినారు. దేవుని కుమారులుగా, దేవుని రాజ్యభారాన్ని మోసుకుని వెళ్ళినారు. యోహాను 8:31, 32 మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు

సత్యము స్వతంత్రులుగా అనగా కుమారులుగా చేయును. కుమారులు, శాస్త్రులువలె పరిసయ్యులవలె కాక దేవుని అధికారముతో జీవించెదరు.

**4వ అనుభవము :** దత్త పుత్రాత్మను కల్గి ఈ భూమిమీద జీవించెదరు.

కుమారుడు అన్నిటికి కర్తయై యున్నను బాలుడై యున్నంత కాలము దాసత్వములోనే యుండును. దాసత్వపు ఆత్మను పొందలేదు కావున మనము భయపడనవసరము లేదు. శ్రమల ద్వారా ఆత్మీయజీవితములలో ఎదిగింపజేయును. హెబ్రీ 5:13, 14 లలో పాలుత్రాగు ప్రతి వాడును శిశువే గనుక నీతి వాక్య విషయములో అనుభవము లేని వాడైయుండును. వయస్సు వచ్చిన వారు అనగా అభ్యాసము చేత మేలు కీడును వివేచించుటకు సాధకులు చేయబడిన జ్ఞానేంద్రియములు కల్గిజీవించెదరు.

1 పేతురు 2:2 క్రొత్తగా జన్మించిన శిశువులు పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన ఆత్మసంబంధమైన పాల వలన రక్షణ విషయములలో ఎదుగు నిమిత్తము ఆత్మ సంబంధమైన వాక్యమును పాలను అపేక్షింపబడి. హెబ్రీ 4:12లో దేవుని వాక్యము సజీవమైనది. బలముగలదై రెండంచులుగల ఎటువంటి ఖడ్గముల కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలకు మూలుగుకు విభజించునంతమట్టుకు బూస్ట్‌గా ఉండి హృదయాలు యొక్క తలంపులను, ఆలోచనలను శోధించుచున్నది.

**5వ అనుభవము :** అబ్బా తండ్రి అనే మొఱ్ఱ పెట్టు ఆత్మను కల్గి జీవించెదరు. దేవుని మనస్సుకు ఇష్టముగా దేవుని చిత్తానుసారముగా ప్రార్థన ఆత్మను కలిగి జీవించెదరు. వ్యర్థమైన ప్రార్థనలు చేయలేరు. ఎందుకనగా వారు కాదు ప్రార్థించేది. దేవుని ఆత్మ వారిలోనికి వచ్చి దేవుని కిష్టమైన ప్రార్థన దేవుని ఆత్మ ద్వారా ప్రార్థించెదరు. రోమా 8:26 అటువలె ఆత్మ మన బహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదుగాని ఉచ్చరింపశక్యముగాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. అలాగే యేసుక్రీస్తు వారు కూడా మన గురించి 1 యోహాను 2:1,2 లలో యేసు క్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు. సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు. అందుకే యోహాను 1:29 లోకపాపములను మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల అని ప్రభువు గురించి సాక్ష్యమిచ్చుచున్నాడు. యేసు ప్రభువు పేతురు నమ్మిక తప్పిపోకుండునట్లు నీ కొరకు వేడుకొంటిని. సాతాను వశమునుండి కాపాడబడుట కొరకు యేసు పేతురు గురించి ప్రార్థించాడు. రోమా 8:34లో పౌలు కూడా మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము

చేయువాడును ఆయనే. మన పరిస్థితులకు భయపడవలసిన పని ఏమియు లేదని సాక్ష్యమిచ్చుచున్నాడు. దేవుడు మన పక్షమున ఉండగా మనకు విరోధి ఏవడు? క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడు ఏవడు? అందుకే దానియేలు దినమునకు ముమ్మారు ప్రార్థించాడు. ఎవరు ఏ దేవునికి ప్రార్థించకూడదని రాజాజ్ఞ, శాసనము ఉన్నప్పటికి యోరూషలేము తట్టు కిటికీలను తెరచి ప్రార్థించాడు. దావీదు దినమునకు 7 మారులు దేవుని స్తుతించి ఘనపరచాడు. హెబ్రీ 7:25 ప్రభువైన యేసు యాజకులందరికంటే తన యొద్దకు వచ్చువారి పక్షమున ప్రధానయాజకుడుగా ఉన్నాడు.

మనము దేవుని పిల్లలని దేవుని ఆత్మ సాక్ష్యం చెప్పాలి. రోమా. 8:16 ప్రభువునందు ప్రియమైన వారలారా మన యొక్క సాక్ష్యం కంటే ఇతరుల సాక్ష్యం కంటే దేవుని సాక్ష్యం కోరదగినది.. బలమైనది. మన విషయాలలో దేవుడే సాక్ష్యం చెప్పాలి. యేసు ప్రభువులవారి గురించి ఇతడు నా ప్రియ కుమారుడు ఇతని యందు నేను ఆనందించుచున్నానని దేవుడు ప్రభువు గురించి సాక్ష్యమిచ్చారు. మత్తయి 3:17 సిలువలో దొంగ గురించి యేసు నీవు నా రాజ్యములో నిశ్చయముగా ఉందువని వాగ్దానమిచ్చాడు. లూకా 23:43. మనము ఈ భూమి మీదనే దేవుని పిల్లలమని దేవుని ఆత్మ ద్వారా సాక్షము పొందాలి. పిల్లలమైతే వారసులు అనగా దేవుని వారసులు. ఆయనను ఈ భూమి మీద ఒప్పుకుంటే ఆయన మనలను పరలోకములో ఒప్పుకొనును.

లూకా 19:10 నందు ఇతడును అబ్రహాము కుమారుడే అని సాక్ష్యమిచ్చాడు. ఏప్పుడు ప్రభువు ఆయన ఇంటిలోనికి రాగానే ఆయనకు మార్పు అనగా ఎవని యొద్ద అన్యాయముగా ఒక వంతు తీసుకుంటే 4 వంతులు చెల్లించెదనని మార్పు వచ్చినది కాబట్టి యేసు జక్కయ్యను గూర్చి సాక్ష్యమిచ్చాడు. కీర్తనలు 32:2. యెహోవా చేతనిర్దోషి అని ఎంచబడిన వాడు ధన్యుడు. సామెతలు 28:13లో కూడా అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును.

క్రీస్తుతో కూడా మహిమ పొందుటకు ఆయనతో కూడా శ్రమ పడెదరు.

ప్రభువు ఈ భూమి మీద 3 1/2 సంవత్సరాలో ఎన్నో శ్రమలు అనేమందికి చెప్పశక్యము కాని మేలులు చేసి మనుష్యులందరి కొరకు (హెబ్రీ 2:10) ప్రకారం శ్రమల ద్వారా ఆయున సంపూర్ణుడయ్యాడని విధేయత నేర్చుకున్నాడని హెబ్రీ 2:18లో శోధింపబడి శ్రమ పొందెను. గనుక శోధింపబడువారికి సహాయము చేయువాడైయున్నాడు. అపోస్తులుడైన పౌలు కొలస్సీ 1:24 ఆయన అనుభవిస్తున్న శ్రమలు గూర్చి సంతోషించుచు సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడిన పాట్లలో కొదువైన వాటియందు నావంతు నా వరీరమందు శ్రమలను సంపూర్ణులు చేయుదునని దృఢముగా సాక్ష్యమిచ్చుచున్నాడు.

క్రీస్తు శ్రమపడి మూడవదినము లేచి మహిమ పొందియున్నాడు. ప్రథమ ఫలముగా క్రీస్తు మరణము నుండి లేచి మహిమపొందియున్నాడు. ప్రతివాడును తన తన వరుసలో బ్రతికింపబడును. 1 కొరింథీ 15:20-24 ఆదాము నుండి మృతి ఏలాగు పొందుచున్నారు. అలగే క్రీస్తు తన మహిమతో ప్రత్యక్షమైనప్పుడు క్రీస్తు మహిమగలిగినవారు, క్రీస్తుతో ఈ లోకములో పరిశుద్ధత కొరకు శ్రమ పడినవారందరూ దేవుని మహిమలో ఎత్తబడుదురు.

ఆయనతో కూడా మహిమ పొందితే ఆయనతో కూడా విత్తబడుదుము. ఆయనతో ఈ భూమి మీద పౌలు, కొలస్సీ 1:24 ప్రకారం సంఘము అను శరీరము కొరకు శ్రమలు అనుభవించిన యెడల ఆయనతో కూడా నిలుచుదుము. 1 తిమోతి 2:11, 12 మనమాయనతో కూడా చనిపోయిన వారమైతే ఆయనతో కూడా బ్రతుకుదుము. ఆయనతో కూడా సహించిన వారమైతే ఆయనతో కూడా ఏలుదుము ఆయనను ఎరుగమంటే మనలను ఆయన ఎరుగనను. మనము అనేక శ్రమలు అనుభవించి దేవుని రాజ్యములో ప్రవేశించుదుమని మీరెరుగరా! విశ్వాసమందు నిలకడగా ఉండవలెనను అ.పొకా. 14:22

**3 వ మెట్టు :** దేవుని ఆత్మ చేత నడిపంపబడుట : అపోస్తలుల కార్యములు 8:26-39 వరకు ధ్యానిస్తే ప్రభువు దూత పిలువుతో యెరూషలేమునుండి అరణ్యమార్గమున వెళుచున్న ఐతియోపియుడైన, ఆర్థికమంత్రిగా ఉన్న వ్యక్తిని కలుసుకొనుమని దేవుని ఆత్మ ఫిలుప్పుతో చెప్పగా పిలుప్ప రథము వెంబడి పరుగెత్తి కలుసుకొనుమని చెప్పగా ఫిలుప్పు కలుసుకొనినపుడు అతడు యెషయా గ్రంథమును చదువుచుండెను. అప్పుడు నీవు . దేనిని గ్రహించుచున్నావా! అనగా ఎవడైనా త్రోవ చూపనిదే

ఏలాగు గ్రహింపగలవని చెప్పి తనతో కూర్చుండమని ఫిలుప్పును వేడుకొనెను. ఆయన గొఱ్ఱె పిల్లవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱె పిల్ల ఏలాగు మౌనముగా ఉండునో అలాగే ఆయన నోరు తెరువకుండెను. అను భాగమును ఫిలుప్పు వివరించగా యేసును గురించిన సువార్త ప్రకటించును. అప్పుడు మంత్రి బాప్తీస్మమిచ్చుటకు నాకు ఆటంకమేమని అడుగగా ఫిలుప్పు ఆర్థిక మంత్రికి బాప్తిస్మమిచ్చెను. దేవుని ఆత్మ ఫిలుప్పును ఆసియాలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ ఆటంకపరచినందున పౌలు ఫ్రుగియ, గలతీయ, ద్వార ఆసియ, దగ్గరకు వచ్చి బెతునియ వెల్లుటకు ప్రయత్నము చేసిరిగాని యేసు యొక్క ఆత్మ వారిని వెల్లనియ్యలేదు. అంతట ఆసియ ద్వారా త్రోయకు రాగా ఒక వ్యక్తి మాసిదోనియకు రమ్మని వేడుకొనుచున్నావని పౌలుకు రాత్రి వేళ దర్శనము కలిగెను. అంతట సువార్త పరిచర్యకు దేవుడు మమ్ములను మాసిదోనియ వెల్లుట యుక్తమని భావించిరి.

-సహో. వి. వి.చందర్

# అధికారం

క్రైస్తవులు అనగానే కొద్దిగా నెమ్మదస్తులు అని చుట్టూ వున్న వారితో ఎటువంటి గొడవలు పెట్టుకోవడానికి ఇష్టపడని వారని ఎప్పుడు దేవుడు అంటూ ప్రతి దానికి దేవుని మీద ఆధారపడే వారుగా సంఘములో, లోకములో ఒక అభిప్రాయము ఉన్నది. ఇది వాస్తవమే క్రైస్తవులు ఎంతో ఓర్పు, సహనం కలిగి ఉండి వారి చుట్టూ ఉన్నవారిని ప్రేమించి, ఎటువంటి కోపం, ద్వేషం, అసూయ హృదయములో కలిగి ఉండరు. వారిని వారు ఎంతగానో తగ్గించుకోవడానికి ఎల్లప్పుడు క్రీస్తువలె నడుచుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే ఒక విషయాన్ని ఎప్పుడూ మర్చిపోతూ ఉంటారు. అదేమిటంటే ప్రేమ కలిగి ఉండాలని సహనం కలిగి ఉండాలని, ఓర్పుతో నడుచుకోవాలని, తగ్గింపు కలిగి ఉండాలని వారిని ఉద్ధేశించి వాక్యము ద్వారా పలకబడినటువంటి మాటలు కాక చాలాసార్లు వేరే కొన్ని విషయాలను మరిచిపోతుంటారు. కానీ ఈ సారి ఆ విషయాలను కూడా మీ దృష్టిలోనికి తీసుకొని రావాలని ఈ శీర్షిక ద్వారా దేవుని ఆత్మ ద్వారా బోధింపబడునట్లు, వాక్యములోని కొని విషయాలు ధ్యానిద్ధాము.

ఇది నిజమే ఎందుకంటే ఏసుప్రభువుల వారు ఈ లోకంలో వున్నప్పుడు తన శిష్యులకు ఇచ్చినటువంటి ఆజ్ఞలలో 1 ఈ పరిచార కకులుగా ఉండటం ఎవరైనా నా అధికారాన్ని కోరుకంటే వారు సేవకులుగా ఉండాలి, పరిచారకులుగా ఉండాలి. అనేది యేసుప్రభువుల వారు చెప్పినటువంటి మాటలు అంటే మనము ఈ లోకంలో ఉన్నంతవరకు క్రీస్తులో ఉన్నంత వరకు పరిచారకులుమే గాని మనల్ని మనం అధికారులుగా హెచ్చించుకోలేము. వాక్యము ప్రకారము అది తప్పు కూడా అయితే మనల్ని మనము తగ్గించుకోవడం పరిచారకులుగా ఉండడం అంటే మనము ఎప్పుడు భయంతో బ్రతకడం, ధైర్యం లేకుండా బతకడం అని అర్ధం కాదు. ఎందుకంటే ఈ లోకపు విషయాలు దేవుని దృష్టికి చాలా అల్పమైన, అల్పమైనవి అంటే ఈ లోకములో మనము అధికారులుగా ఉండడం కూడా చాలా అల్పమైన విషయం కాబట్టి మనము అధికారం కోరుకోకూడదు.

అధికారం కోరుకోకపోతే ఈ లోకములో మన జీవితం ఇలానే కొనసాగిపోవాలా అంటే మనం శారీరకంగా ఆలోచించడం మానుకోవాలి, ఆత్మీయంగా ఆలోచించడము, జీవించడం నేర్చుకోవాలి. మన చుట్టూ ఉన్న వాళ్ళతో పోటీపడుతూ వారు ఎలా ఉన్నారు, బానే వున్నారు. మనవే బాగోలేము అనేటువంటి పోలిక చూసుకోకూడదు. ఎప్పుడైతే మనము ఈ విధంగా ఆలోచిస్తామో అప్పుడే హృదయములో లోకానికి స్థానం ఇచ్చిన వాళ్ళం అవుతాము. మన హృదయములో మనము దేనికైనా ఒక్క దానికి

మాత్రమే స్థానము ఇవ్వగలము. దేవునికి లోకానికి రెండో స్థానాన్ని ఇవ్వలేము, తామర పువ్వు మొక్క బురదలో ఉంటాయి. నీళ్లలో ఉంటాయి. కానీ ఆ తామర మొక్క మీద బురద ఎప్పటికి నిలువదు అలాగే మన ఆత్మీయ జీవితాలు ఉండాలి. లోకంలో జీవిస్తున్న బురద ఉన్న తామర ఎలా అయితే బురద తన మీదకి రానివ్వదు. అలాగే మనం కూడా లోకంలో జీవించిన కూడా లోకాన్ని మన లోపలికి రానివ్వకూడదు. మనము అధికారాన్ని కోరుకోవచ్చు. కానీ ఈ లోక అధికారం కాదు అది దేవుని సన్నిధి నుంచి పరిశుద్ధులకు దేవుని బిడ్డలకు రక్షణ పొందిన వారకి మాత్రమే అనుగ్రహింపబడిన అధికారం. ఈ అధికారం ఎటువంటిదో చూసే ముందు కొంత వాక్య భాగం ద్యాథినద్ధాము.

యేసుప్రభువులవారు తన వద్దకు వచ్చినటువంటి ప్రజలకు వాక్యమును చెప్పటమే కాకుండా వారికి ఆహారము కూడా అనేకమార్లు సమకూర్చినట్టుగా మనకి తెలుసు. అయితే దాదాపు ఐదువేల మందికి దేవుని మాటలు వినడానికి వచ్చినటువంటి వారికి ఆ సమయంలో చీకటి పడుతూ ఉండగా యేసుప్రభువు తన శిష్యులను పిలిచి వీరికి ఆహారం మీరు పెట్టండి అని చెప్పినట్టుగా మనకి వాక్యం ద్వారా తెలుసు. అయితే ఆయన వారితో ఈ మాట చెప్పకముందే యేసుప్రభువు సాయంకాలం చీకటి పడుతున్నది దయచేసి చెప్పండి వెళ్ళి వారి ఆహారమును దగ్గర ఉన్న ఊర్లో నుండి సమకూర్చుకొని తినమని వారికి చెప్పమని ప్రభువుల వారి తోటి మనవి చేసుకుంటారు. కానీ యేసుప్రభువులవారు మీరే వారికి ఆహారం పెట్టండి అని చెప్పినప్పుడు ఇంత మందికి పెట్టడానికి మన వద్ద ఆహారం లేదు ప్రభువా అని యేసు ప్రభువుతో చెప్పినారు. యేసు ప్రభువులవారు ఇంత మందికి ఆహారం పెట్టడం శిష్యుల వలన అవుతుందో లేదో అని ఆయనకు తెలియకుండానే వారిని ప్రజల కొరకు ఆహారం పిద్ధపర్చమని అని చెప్పారు. ఈ వాక్య భాగము మత్తయి సువార్త 14వ అధ్యాయములో చూడగలరు. కానీ శిష్యులు తమ వద్ద కేవలం ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలు మాత్రమే ఉన్నాయని యేసుప్రభువుతో చెప్పినారు. అప్పుడు ఆయన ఆహారము తీసుకుని కృతజ్ఞత చెల్లించి అందరికి వడ్డించమని చెప్పిన విషయము మనకు తెలుసు. ఆ అయిదు వేల మంది పురుషులు కాగా ఒక వేళ అక్కడ స్త్రీలు, పిల్లలు ఉండి ఉంటే వారు కూడా తినగా ఇంకా 12 గంపల ఆహారమును సమకూర్చినట్లు వాక్యము ద్వారా మనకు తెలుసు.

కానీ 10 అధ్యాయములో యేసుప్రభువు తన శిష్యులకు వారికి ఒక అధికారమును అనుగ్రహించినట్లుగా మనము చూడగలము. రోగము స్వస్థపరచుటకు అపవిత్ర ఆత్మలను వెళ్లగొట్టడం, వారికి అధికారము ఇవ్వబడినట్టు చూస్తున్నాము. ఈ అధికారమును పొంది వారు అనేకమందికి స్వస్థత అనుగ్రహించడం అనేకమంది ఆపవిత్రాత్మలు కలిగిన వారిని వాటి నుండి విడిపించడం

యేసుప్రభువు వీరికి ఈ అధికారము అనుగ్రహించిన కూడా వారు వారికి కలిగినటువంటి అధికారమును గురించి

మరిచిపోయినట్టుగా చూస్తున్నాము. వారు వేరే ఇతర సామాన్య ప్రజలుగా, బలహీనులుగా మాట్లాడుతున్నట్టుగా మనము ఇక్కడ చూస్తున్నాము.

ప్రియమైన దేవుని బిడ్డలారా చాలా సార్లు మనం కూడా మనము కలిగి ఉన్నటువంటి పరిశుద్ధాత్మ దేవుని గురించి ఆ ఆత్మ వలన మనకు కలిగినటువంటి అధికారమును ధైర్యమును, బలమును మరచిపోతుంటాము. మరచిపోయి పిరికి వారుగా బలహీనులుగా ఉంటాము.

దేవునికి మనము ఇలాగా ఉండటం ఇష్టం లేదు. మనం ఎప్పుడూ కూడా ఆయన బిడ్డలముగా అధికారము కలిగి ఉండాలనేది ఆయనే ప్రణాళిక అయితే ఆ అధికారము దేవుని నుండి ఆయన ఆత్మనుండి కలిగేది అయ్యి ఉండాలి. ఆ అధికారం వలన మన చుట్టూ ఉన్నటువంటి బలహీను లయినటువంటి వారి కొరకు మేలు జరిగించేందుకు మనం అధికారమును వాడాలి. అంటే వారు అనారోగ్యంతో ఉన్నప్పుడు వారి కొరకు ప్రార్థన చేసి వారికి యేసునామమున స్వస్థతను అనుగ్రహించడము వారికి కలిగిన సమస్యలు వాటికి పరిష్కారం చూపించడం, ఆర్థిక సమస్యలు గాని మరి ఏ ఇతర సమస్యలు అయినా కూడా మనము పరిశుద్ధాత్మ దేవుని సహాయంతో వారికి తోడుగా ఉండాలి. ఎల్లప్పుడు పరలోక రాజ్యము నుండి మనకు అనుగ్రహింపబడినటువంటి అధికారమునే తప్ప ఈ లోకంలో ఎటువంటి అధికారములు మనము కోరుకోవద్దు.

## ఆరోగ్య శీర్షిక

### ఆకలి పెరగడము

గత సంచికలో ఆకలి తగ్గడము దానికి గల కొన్ని కారణములు చూసాము. ఈ సంచికలో ఆకలి పెరగడమును గురించి తెలుసుకుందాము. వీటిలో కొన్ని ఈ విధముగా ఉన్నాయి. మధుమేహవ్యాధి, బులీమియ ఆందోళన (మానసిక అనారోగ్యములు) థైరాయిడ్ (హైపర్) కొన్ని మందులు కూడా ఆకలిని పెంచుతాయి. మనము సామాన్యముగా ఆలోచించినట్లు ఆకలి పెరగడము వలన ప్రతి సారి బరువు పెరగాలని లేదు. మధుమేహము, థైరాయిడ్ (హైపర్) వంటి అనారోగ్యాలతో రోగులు బరువు తగ్గుతారు. బులిమియా, అలానే స్టిరాయిడ్స్ వలన బరువు పెరుగుతారు. కాబట్టి ఆకలి తగ్గిన ఆకలి పెరిగినా రెండు ఇబ్బందులే. కాబట్టి వాటి విషయమై మీ వైద్యులను సంప్రదించండి.

ఉచిత వైద్య సలహాలకోసరము : 9494949199 వాట్సప్‌లో మెసేజ్ పంపించవచ్చు. (ప్రతి బుధవారం రెండు గంటల నుండి మూడు గంటల వరకు మీకు వైద్యుని ద్వారా సలహాను పొందవచ్చు.)

– డా॥ వి.వి. చందర్

ఆదాము హవ్వల గురించి చిన్న పిల్లలకు సండేస్కూలులో ఒక పాఠము నేర్పించారు వారి టీచరు. ఎలా వారి పాపము వలన దేవుడు వారిని తోటలో నుండి బయటకి పంపినారో ఆ వాక్యభాగము పిల్లలకు అర్ధమవులాగున బొమ్మలను చూపించి నేర్పించారు. ఆ పిదప, కొంత సేపు తరువాత ఆ పిల్లలనందరిని అదే భాగము వారికి అర్ధమయిన విధముగా చిత్రములను వేసి చూపించమని అడిగినారు. అందరు చక్కగా అర్ధవవంతముగా గీసారు. అయితే ఒక కారులో ముగ్గురు వ్యక్తులు అందులో ఒకరు కారు నడుపుతున్నారు. మిగత ఇద్దరు వెనుక సీట్లో కూర్చుని ఉన్నారు. ఆ చిత్రం చూసిన టీచరకు అర్ధం కాలేదు. ఆ అబ్బాయిని పిలిచి అడిగినది, ఏమిటిది అని ఆ అబ్బాయి చెప్పిన సమాధానము ఇలా ఉన్నది. ఆ ముగ్గురిలో ఒకరు దేవుడు వెనుక ఉన్న ఇద్దరు ఆదాము, హవ్వలు దేవుడు వారిని తోట నుండి బయటకు తీసుకుని వెళ్తున్నాడు. వాక్యము ప్రకారము దేవుడు ఆదాము హవ్వలను తోటనుండి బయటకు పంపెను అని ఉన్నది. కాని నిజముగా దేవుడు కూడ ఆ తోట నుండి బయటకు వచ్చేసారా, పాపులమైన మనము అలాగే ఆదాము హవ్వలను రక్షించడానికి మనతో ఉండటానికి వచ్చేసారా అని అనిపిస్తుంది. తోట నుండే కాదు పరలోకమునుండి కూడా ఆయన నీతో, నాతో ఉండటానికి నిన్ను, నన్ను పరలోక రాజ్యమునకు తీసుకువెళ్ళడానికి, భూమి మీదకు వచ్చారని మనకు తెలుసు. మరి ఆయనతో పాటు మనము పరలోక రాజ్యమునకు వెళ్లడానికి సిద్ధపడి ఉందామా! నూతన సంవత్సరములో నూతనముగా, మన జీవనమును దేవుని కొరకు అర్పించి ఆయన మహిమార్ధమై జీవిద్ధామా.

బైబిల్ వృక్షాలు

# ఆవాల చెట్టు

ఆవాలు అందరికి చిన్న చిన్న మొక్కలవలెనే కనపడతాయి. అవి పెద్ద పెద్ద వృక్షాలుగా పెరగవు. చాలా మట్టుకు వాటిని మనము మొక్కలలానే పరిగణలోనికి తీసుకుంటాము. అయితే కొన్ని సార్లు కొన్ని చోట్ల అవి దాదాపు 20 అడుగుల ఎత్తు వరకు పెరిగి చెట్లవలె కనపబడతాయి. ఈ మొక్కల గురించి ప్రస్తావన బైబిలు గ్రంథములో యేసు ప్రభువుల వారు వారి బోధలలో చూస్తాము. ఈ ఆవగింజ గురించి రెండు మారులు మాట్లాడినట్టు చూస్తాము. పరలోక రాజ్యము ఈ ఆవగింజ వంటిది. ఆవగింజ ఒకటి ఒక మొక్కగా పెరిగినప్పుడు ఎన్ని విత్తనములను మనకు మొలిపించగలదు. అవి ఇంకా ఎన్ని లక్షల విత్తనములను మొలిపించగలవు. 2 కిలోల ఆవగింజల నుండి 8 క్వింటాళ్ళ ఆవగింజలు పండుతాయి అంటే దేవుని రాజ్యము విస్తరించే విధానమును ప్రభువులవారు వీటితో పోల్చడము ఏ మాత్రము అతిశయోక్తి కాదు. అలాగే విశ్వాసమును కూడా ఆవగింజంత అని పోల్చినారు. విశ్వాసము ఇంత మాత్రము ఉన్నా కూడా, మనము ఎన్నో ఆశ్చర్య కార్యములు చేయగలము, అయితే అన్నిటికి మించి మనము రక్షణలోనికి నడిపించబడగలము.

ఐనోను ప్రార్థనా మందిరము

ప్లాట్ నెం. 469, సెక్రటేరియట్ హిల్స్, (డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్ కాలనీ), నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ,
రాజేంద్రనగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము.